## విశాఖలో పోలీసుల స్పెషల్ డ్రైవ్..
# 80 బైక్ సైలెన్సర్ల ధ్వంసం

అమరావతి : ద్విచక్ర వాహనాలకు భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించుకోవద్దని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ వాహనదారులకు సూచించారు. సైలెన్సర్ మాడిఫికేషన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, భారీ మొత్తంలో ఫైన్ విధిస్తామని హెచ్చరించారు. ఇటీవల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బైక్ లకు అమర్చిన భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం కమిషనర్ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం సమీపంలో సుమారు 80 సైలెన్సర్లను రోడ్ రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. బైక్ సైలెన్సర్లలో మార్పులు చేర్పులు చేసి భారీ శబ్దం వచ్చేలా చేయడం సరికాదని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. దీనివల్ల శబ్ద కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. కంపెనీ ఇచ్చే సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించాలని వాహనదారులకు సూచించారు. సైలెన్సర్ కు మార్పులు చేస్తే బైక్ యజమానితో పాటు దానిని బిగించిన మెకానిక్ పైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బైక్ యజమానికి 3 నెలల జైలు, రూ.10వేల వరకు జరిమానాతో పాటు 3 నెలలపాటు లైసెన్స్ రద్దు చేస్తామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. బైక్ నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సీపీ శంఖబ్రత బాగ్చీ ఈ సందర్భంగా విశాఖ పౌరులకు తెలిపారు.ం

## తన పాలతో 3.50 లక్షలకు పైగా పసికందుల ఆకలిని తీర్చింది.. అమెరికా మహిళ గిన్నిస్ రికార్డు

న్యూఢిల్లీ : తల్లి పాలు అమృతంతో పోలుస్తారు.. అలాంటి అమృతాన్ని తన బిడ్డలతో పాటు ఇతరులకూ పంచుతోందా తల్లి.. ఏళ్ల తరబడి తన పాలను డొనేట్ చేస్తూ లక్షలాది మంది పసికందుల ఆకలి తీర్చింది. మొత్తంగా ఆ తల్లి 2,600 లీటర్ల పాలను బ్రెస్ట్ మిల్క్ బ్యాంక్ కు డొనేట్ చేసింది. ఈ పాలతో దాదాపు 3.5 లక్షల మందికి పైగా పసికందుల ఆకలి తీర్చిందని మిల్క్ బ్యాంక్ పేర్కొంది. మిల్క్ బ్యాంకుకు పంపడంతో పాటు తన స్నేహితులు, తెలిసిన వాళ్లు, చుట్టుపక్కల వాళ్ల పిల్లలకూ తన పాలను ఇచ్చానని అమెరికాలోని టెక్సాస్ కు చెందిన అలిస్సా ఒగ్లెట్రీ చెబుతోంది. 2010లో కొడుకు పుట్టిన తర్వాత తనకు పాలు ఎక్కువగా పడ్డాయని, పిల్లాడు తాగిన తర్వాత పాలను పిండి మిల్క్ బ్యాంక్ కు ఇవ్వడం మొదలు పెట్టానని చెప్పారు.ఓ నర్స్ సాయంతో తానీ డొనేషన్ కార్యక్రమం మొదలు పెట్టానని వివరించారు. తల్లి పాలు సరిపోక పోవడం, కవలలు జన్మించిన సందర్భాల్లో, పుట్టిన వెంటనే తల్లిని కోల్పోయిన పిల్లలను బ్రెస్ట్ మిల్క్ బ్యాంకులు ఆదుకుంటాయని చెప్పారు. ఆ బ్యాంకులకు డొనేట్ చేయడం ద్వారా అవసరంలో ఉన్న చిన్నారుల ఆకలి తీర్చవచ్చని అలిస్సా వివరించారు. ప్రస్తుతం అలిస్సా వయసు 36 సంవత్సరాలు.. 2010 నుంచి ఆమె బ్రెస్ట్ మిల్క్ డొనేట్ చేస్తున్నారు. నాలుగేళ్లలో 1,569 లీటర్ల బ్రెస్ట్ మిల్క్ డొనేట్ చేసి 2014లో అలిస్సా గిన్నిస్ రికార్డ్ నెలకొల్పారు. టెక్సాస్ లోని బ్రెస్ట్ మిల్క్ బ్యాంకుకు ఆమె డొనేషన్ ప్రస్తుతం 2,645 లీటర్లకు చేరింది. ఒక్క లీటర్ తల్లిపాలతో 11 మంది పసికందుల ఆకలి తీర్చవచ్చని మిల్క్ బ్యాంక్ సిబ్బంది చెప్పారు. ఈ లెక్కన అలిస్సా ఇప్పటి వరకు డొనేట్ చేసిన పాలతో ఏకంగా 3.50 లక్షల మంది చిన్నారుల ఆకలి తీర్చామని వివరించారు.

## కెనడా బోర్డర్ లో అలర్ట్...
# అమెరికా నుంచి అక్రమ వలసలు!

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ట్రంప్ గెలవడంతో అమెరికన్లు చాలామంది కెనడా వెళ్లిపోయే ప్లాన్ లో ఉన్నారట. అమెరికాలో ట్రంప్ గెలుపు తమ దేశంలోకి వలసలను పెంచుతుందని కెనడా అధికార వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఎన్నికల ఫలితాల రోజు నుంచే సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేశామని వివరించారు. బోర్డర్ లో సైనికులు, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉన్నారని వివరించారు. కెనడా, అమెరికా సరిహద్దును నిశితంగా పరిశీలిస్తున్నామని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ ప్రతినిధి, సార్జెంట్ చార్లెస్ పోయియర్ చెప్పారు. గతంలో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న కాలంలోనూ అమెరికా నుంచి కెనడాలోకి భారీగా వలసలు చోటుచేసుకున్నాయని కెనడా అధికారులు చెప్పారు. తాజాగా ట్రంప్ మరోసారి ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టనుండడంతో మరోసారి వలసలు పెరగనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గూగుల్ లో కెనడా ఇమ్మిగ్రేషన్, కెనడాలోకి ఎలా వెళ్లాలి, అనధికారికంగా వెళ్లడానికి మంచి లొకేషన్ ఏది...? అంటూ... ఆయా వివరాలకు సంబంధించి ఆరా తీస్తున్న వారి సంఖ్య దాదాపు పదిరెట్లు పెరిగిందన్నారు. అయితే, బోర్డర్ దాటి తమ దేశంలోకి అడుగుపెట్టడం అంత సులభం కాదని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది దృష్టి మొత్తం బోర్డర్ పైనే ఉందని చెప్పారు. సరిహద్దులో కెమెరాలు, సెన్సర్లు, డ్రోన్లను మోహరించామని చెప్పారు. చొరబాట్లను అడ్డుకోవడంతో పాటు దేశంలోని వలసదారుల సంఖ్యను కూడా తగ్గించాలని ట్రూడో సర్కారు నిర్ణయించింది. 2024లో 4.85 లక్షల మందిని కెనడా శాశ్వత నివాసులుగా గుర్తించింది. వచ్చే ఏడాది ఈ సంఖ్యను 3.80 లక్షలకు తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. 2027 నాటికి దేశంలోకి 3.65 లక్షల మంది వలసదారులను మాత్రమే అనుమతించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## పాలమూరు బిడ్డనై ఉండి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు నన్ను క్షమించరు

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. చిన్న చింతకుంట మండలం అమ్మాపురంలోని కురుమూర్తి స్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి కురుమూర్తి స్వామి ఆలయ ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ పనుల వ్యయం రూ.110 కోట్లు. ఇక సొంత జిల్లాకు వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. పాలమూరుకు గతంలో అన్యాయం జరిగిందని అన్నారు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎం అయ్యారని, కానీ కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు రాలేదు, ప్రాజెక్టులూ రాలేదని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, పాలమూరును సర్వతోముఖాభివృద్ధి చేస్తామని చెప్పారు. పాలమూరు బిడ్డనై ఉండి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు తనను క్షమించరని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు రుణం తీర్చుకుంటానని... మక్తల్, నారాయణపేట్, కొడంగల్ కు కృష్ణా జలాలు తీసుకువస్తామని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధిపై ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చేస్తామని తెలిపారు. గ్రామగ్రామాలకు, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీటీ రోడ్ల నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని అన్నారు.

## పాపం... ఆ మహిళా జర్నలిస్టు
# నలిగిపోతోంది: పవన్ కళ్యాణ్

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని తెలిసిందే. ఆయన ఆలోచనలు దాదాపు సామాజిక దృక్పథంతో కూడుకుని ఉంటాయి. ఇవాళ జర్నలిస్టులతో మాట్లాడుతూ, వారితోనూ సామాజిక స్పృహ గురించే చర్చించారు. మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి... పాఠశాల స్థాయి నుంచే బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ ఇస్తారా? అంటూ ఓ మీడియా రిపోర్టర్ పవన్ ను ప్రశ్నించాడు. అందుకు పవన్ ఆసక్తికరంగా బదులిచ్చారు. "మీరు ఇప్పుడు నన్ను ఆత్మరక్షణ గురించి అడిగారు. ఇక్కడ చాలామంది పాత్రికేయులు నన్ను ప్రశ్నలు అడిగేందుకు వచ్చారు... మీ మధ్యలోనే ఇందాకటి నుంచి ఓ మహిళా పాత్రికేయురాలు నలిగిపోతూ ఉంది. మీరు నా నుంచి న్యూస్ బైట్ తీసుకోవాలనే హడావుడిలో ఉన్నారు తప్ప, మీ సాటి మహిళా విలేకరి నలిగిపోతున్న అంశం గుర్తించడంలేదు. ఇప్పుడు నేను చెప్పేదేమిటంటే... మొదట మనలోనే సామాజిక స్పృహ ఉండాలి. మన కళ్ల ముందు ఏదైనా ఘటన జరిగినప్పుడు... పోలీసులు వచ్చే లోపు అందరూ ఆ ఘటనను వీడియోలు తీస్తుంటారే తప్ప, వెళ్లి ఆ ఘటనను అడ్డుకోవాలి అనుకోరు. మొదట ఈ విషయంలోనే సామాజిక స్పృహ కలగాలి. సమాజంలో ఈ తరహా ఆలోచనా ధోరణి వచ్చిన రోజున ఇబ్బంది ఉండదు. నేను పనిచేసే షూటింగ్ లలో కూడా ఎవరైనా ఇబ్బంది పడుతుంటే, నేను గుర్తించి చర్యలు తీసుకుంటాను. ఇప్పుడు కూడా మీ మధ్యలో ఓ మహిళా జర్నలిస్టు నలిగిపోతుంటే గుర్తించి, ముందుకు రామ్మా అని చెప్పాను. ఇది కనీస ధర్మం. ప్రతి ఒక్కరూ ఈ గుణాన్ని అలవర్చుకోవాలి. కళ్ల ముందు ఆడపిల్లలను ఏడిపిస్తుంటే, చాలామంది చోద్యం చూస్తుంటారు. ఇలాంటి ఘటనల్లో కల్పించుకుంటే, ఒకవేళ పోలీసులు అండగా ఉండరేమో అని చాలామంది వెనుకంజ వేస్తుంటారు. కానీ, నేను చెప్పేదేమిటంటే... ఇలాంటి ఘటనల్లో మొదటి స్పందించాల్సింది ప్రజలే. ప్రజలే మొదటి రక్షకులు. నేను హోంమంత్రి గారికి, డీజీపీ గారికి కూడా చెప్పాను... ఎవరైనా నేరాలపై ఫిర్యాదు చేస్తే వారిని క్రిమినల్స్ లాగా చూడకండి అని చెప్పాను. గత ప్రభుత్వంలాగా మనం వ్యవహరించొద్దు అని కూడా వారికి స్పష్టం చేశాను" అని వివరించారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

బీజేపీ మేనిఫెస్టో విడుదల చేశారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సభలో కేంద్రమంత్రి పియూష్ గోయల్ , మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, ముంబయి బీజేపీ అధ్యక్షుడు ఆశిష్ షేలార్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ మేనిఫెస్టోలో... మహారాష్ట్రలో వృద్ధుల పెన్షన్ ను రూ.2,100కు పెంచుతామని తెలిపారు. మహారాష్ట్రలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో స్కిల్ సెన్సస్ చేపడతామని అమిత్ షా వెల్లడించారు. మహిళల లఖ్ పతి దీదీ పథకాన్ని మరింత విస్తరిస్తామని చెప్పారు. ఎరువులపై రైతులు చెల్లించే జీఎస్టీని తిరిగి ఇచ్చేస్తామని, తద్వారా ఆర్థికభారం తగ్గిస్తామని వివరించారు. మహారాష్ట్రలో పరిశ్రమల అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకుంటామని అమిత్ షా వివరించారు. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు, నవంబరు 20న ఒకే విడతలో ఎన్నికలు జరపనున్నారు. నవంబరు 23న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# పోలీసుల మీద మళ్లీ పవన్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

పిఠాపురంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. / ఏపీలో లా అండ్ ఆర్డర్ కట్టు తప్పాయన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఎంత రాజకీయ అలజడి సృష్టించాయో అందరికీ తెలిసిందే. ఆయన హోం మంత్రి తో పాటు డీజీపీ దాకా అందరినీ రివ్యూలు తరచూ చేయాలని కూడా సూచించారు. ఇది జరిగి వారం రోజులు కూడా కాలేదు, ఇపుడు మరోసారి పోలీసుల తీరు మీద పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సమయంలో పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని పవన్ తాజాగా సూచించారు. పోలీసులు చేసే తప్పులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకుని వస్తాయని ఆయన అనడం విశేషం. తునిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు చనిపోయారని ఆ సమయంలో వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కి వెళ్తే వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు మంచిది కాదని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో పోలీసుల తరఫున బాధితుల కుటుంబాలకు క్షమాపణలు ఆయన చెబుతూ రెండు లక్షల రూపాయలను తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఈ ఘటనలో పవన్ ఏపీలో పోలీసుల తీరు ఏ విధంగా ఉందో మళ్లీ జనం కళ్లకు కట్టారని అంటున్నారు. వాస్తవంగా



చూస్తే కనుక ప్రభుత్వానికి కళ్ళూ ముక్కూ చెవులుగా పోలీసులు ఉంటారు. న్యాయం కోసం వెళ్లేవారికి వారే ఎదురుగా కనిపిస్తారు. పోలీస్ స్టేషన్ కి వెళ్తే తమకు న్యాయం జరుగుతుందని వారు భావిస్తారు. అటువంటిది అక్కడ పోలీస్ వ్యవస్థ సవ్యంగా పనిచేయకపోతే ప్రభుత్వం మీదకే ఆ మచ్చ వస్తుందని అంటున్నారు. ఏ ప్రభుత్వంలో అయినా పోలీసులే అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు అన్నది తెలిసిందే. అందుకే పవన్ కళ్యాణ్ పదే పదే పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలని ఐపీసీ కి అనుగుణంగా న్యాయంగా ధర్మంగా పనిచేయాలని కోరుతూ వస్తున్నారు. అంతే కాదు వారు తర తమ వివక్షను పక్కన పెట్టి బాధితులకు అండగా నిలిస్తే ప్రభుత్వానికి కూడా గౌరవం వస్తుద్నని అంటున్నారు. పవన్ చేసే ఈ సూచనలను పోలీసులు పాటిస్తేనే మేలు అని అంటున్నారు. ఇదిలా ఉంటే పోలీస్ వ్యవస్థ పనితీరు పట్ల ఉప ముఖ్యమంత్రి గట్టిగానే నిఘా పెట్టారని అంటున్నారు. ఆయన అనునిత్యం గమనిస్తున్నారు అన్నది గుర్తెరిగి పోలీస్ శాఖ కూడా తన పనితీరులో గుణాత్మకమైన మార్పును తీసుకుని రావాలని అంటున్నారు. లేకపోతే పవన్ నోటి వెంట మళ్లీ మళ్లీ పోలీసుల తీరు పట్ల ఆగ్రహం అలా వ్యక్తం అవుతూనే ఉంటుందని అంటున్నారు.

## కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ సెటైర్లు వేశారు. ఎనుముల వారి ఏడాది ఏలికలో తెలంగాణ బతుకు చీలికలు, పీలికలే అని మండిపడ్డారు. కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా అని ప్రశ్నించారు. ఇది విజయోత్సవం కాదని, కుంభకోణాల కుంభమేళా అని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి పాతరేసినందుకు జరపాల్సింది విజయోత్సవాలు కాదు.. ప్రజావంచన వారోత్సవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీలో రూ.లక్షన్న కోట్ల మూటల వేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో రూ.వేల కోట్ల కాసుల వేట, బావమరిదికి అమృత్ టెండర్లు, మంత్రుల కుమారులకు రూ.వేల కోట్ల కాంట్రాక్టులని విమర్శించారు. సీఎం, మంత్రులు చేసుకోవాల్సింది విజయోత్సవాలు కాదు.. కరప్షన్ కార్నివాల్ అంటూ మండిపడ్డారు. పరిపాలనా వైఫల్యాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కారంటూ విమర్శించారు. సంక్షోభం తప్ప సంతోషం లేని పాలనకు చిరునామా రేవంత్ సర్కార్ అని నిప్పులు చెరిగారు. ఏ ముఖం పెట్టుకుని విజయోత్సవాలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. పేదల ఇండ్లు కూల్చి రోడ్డున పడేసిన కాంగ్రెస్ సర్కార్‌కు అసలు మనసే లేదంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా?. ఎనుముల వారి ఏడాది ఏలికలో.. తెలంగాణ బతుకు చీలికలు, పీలికలే. కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించాల్సింది విజయోత్సవాలు కాదు.. కుంభకోణాల కుంభమేళా. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి పాతరేసిన నేపథ్యంలో జరపాల్సింది విజయోత్సవాలు కాదు.. ప్రజావంచన వారోత్సవాలు. ఎనుముల వారి ఏడాది పాలనలో చెప్పుకోవడానికి ఏమున్నది గర్వకారణం అంటే.. మూసీలో లక్షన్నర కోట్ల మూటల వేట..! కొడంగల్ లిఫ్టులో వేల కోట్ల కాసుల వేట. బావమరిదికి అమృత్ టెండర్లను, కొడుకులకు వేలకోట్ల కాంట్రాక్టులను కట్టబెట్టే ముఖ్యమంత్రి, మంత్రులు జరుపుకోవాల్సింది విజయోత్సవాలు కాదు.. కరప్షన్ కార్నివాల్. ఏడాది కాలంగా ప్రతిరోజూ పరిపాలనా వైఫల్యాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కారు. సకల రంగాల్లో సంక్షోభం తప్ప సంతోషం లేని సందర్భాలకు చిరునామా రేవంత్ పాలన. మరి, ఏ ముఖం పెట్టుకుని విజయోత్సవాలు నిర్వహిస్తారు. ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానం కూడా సరిగ్గా అమలుచేయకుండా జనం పైసలతో 25 రోజులపాటు జల్సాలు చేసుకుంటారా?. రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం అందక పేద రైతులు దుఖంలో ఉంటే మీరు వందల కోట్లతో విజయోత్సవాలు చేసుకుంటారా?. హైడ్రా, మూసీ బాధితులు బాధలో ఉంటే మీరు బాజా భజంత్రీలతో పండుగ చేసుకుంటారా?. ఆడబిడ్డలు రక్షణ లేక అల్లాడుతుంటే మీరు విజయోత్సవాల పేరిట విర్రవీగుతారా?. వృద్ధులు పింఛన్ల పెంపు కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంటే మీరు దయలేకుండా దావత్ లు చేసుకుంటారా?. బీఆర్ఎస్ భర్తీచేసిన ఉద్యోగాల ప్రక్రియను మీ ఖాతాలో వేసుకోవడం నయవంచన కాదా ?. పావుశాతం కూడా రుణమాఫీ పూర్తిచేయకుండా వందశాతం చేశామని చెప్పుకోవడం దగా కాదా?. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే సిలిండర్ పథకాలకు సవాలక్ష ఆంక్షలు పెట్టి మెజారిటీ అర్హులను దూరం చేయడం మోసం కాదా?. 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో అతితక్కువ సమయంలో అత్యధిక ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న తొలి ప్రభుత్వం, ఏకైక రాష్ట్ర ప్రభుత్వం ఇదే. ఈ ముఖ్యమంత్రికి పాలనపై పట్టు కాదు.. ఈ ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమలేదు. పేదల ఇళ్లు కూల్చి రోడ్డున పడేసిన కాంగ్రెస్ సర్కారుకు అసలు మనసే లేదు. విజయోత్సవాలు అంటే ఏంటో కూడా తెలియని ఈ అసమర్థ పాలకులకు ఆ పదాన్ని వాడే హక్కే లేదు.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కేసీఆర్ లో పెరిగిన ధీమా...రీజనేంటో ?

మొదటి పేజీ తరువాయి

ఒక విధంగా చెప్పాలీ అంటే ఆయన మీడియాకూ జనానికీ దూరంగానే ఉంటూ వస్తున్నారు. అంతమాత్రం చేత కేసీఆర్ తగ్గిపోయారు అని ఎవరూ భావించడం లేదు. అదే సమయంలో కేసీఆర్ చాణక్య రాజకీయాలూ వ్యూహాలకు ఎప్పటికపుడు పదును పెడుతూ ఉంటారని ఆయన గురించి ఎరిగిన వారు చెప్పే మాట. ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి తొలి ఏడాది పూర్తి అవుతోంది. ఈ సందర్భంగా కేసీయార్ తనలో నిండుగా ఆత్మ విశ్వాసం నింపుకుని చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా వైరల్ అవుతున్నాయి. తాజాగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాం హౌస్ కి వచ్చి కొంతమంది నేతలు బీఆర్ ఎస్ లో చేరారు. దాంతో వేయింతల బలంతో కేసీఆర్ చేసిన ప్రసంగం అయితే ఇపుడు ఆసక్తిని కలిగిస్తోంది. మళ్లీ తెలంగాణాలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఅర్ పూర్తి ధీమాను వ్యక్తం చేశారు. వందకు వంద శాతం బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతుందని కేసీఆర్ బల్లగుద్దుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా ఏడాదికి దగ్గర అవుతోందని ఆయన చెప్పారు. ఈ సమయంలో ప్రజలకు తాము ఏమి కోల్పోయామన్నది అర్థం అయింది అని కేసీఆర్ తనదైన రాజకీయ విశ్లేషణ వినిపించారు. దాంతో పాటు ప్రజలంతా బీఆర్ ఎస్ వైపే ఉన్నారని వారు బీఆర్ఎస్ ని అధికారంలోకి తీసుకుని రావాలని చూస్తున్నారని కూడా ఆయన అనడం గమనార్హం. బీఆర్ఎస్ మళ్లీ గెలుస్తుందని ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి సందేహాలు ఉండాల్సిన అవసరం లేదని కేసీఆర్ ఉత్సహం నింపారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ నేతల మీద కేసులు పెట్టి అరెస్టులు చేసినా ఎవరూ ఫికర్ కావాల్సిన అవసరం అయితే లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఎపుడు ఎన్నికలు జరిగినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన కుండ బద్ధలు కొట్టారు. ఇటీవల కాలంలో కేసీఆర్ ఈ తరహా ధీమా అయితే వ్యక్తం చేయలేదు. మరి ఏడాదికే కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ కి అర్థం అయిందా ఆయన దగ్గర ఉన్న అంచనాలు ఆ విధంగా ఉన్నాయా లేక పార్టీ శ్రేణులను ఉత్సహ పరచేందుకు ఆయన ఈ మాట అంటున్నారా అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా చాలా కాలానికి కేసీఆర్ నోటి నుంచి ఈ రకమైన ప్రకటనలు రావడంతో గులాబీ తోటలో మళ్లీ హర్షం వ్యక్తం అవుతోంది.ం

## హైకోర్టు ఆగ్రహిస్తోంది.. చంద్రబాబుకు ఇబ్బందే..!

మొదటి పేజీ తరువాయి

కోర్టు ఆగ్రహం మాత్రం చల్లారలేదు. గతంలో వైసీపీ హయాంలో రెండేళ్ల తర్వాత.. చోటు చేసుకున్న పరిణామాలు తెలిసిందే. అప్పట్లో ప్రభుత్వ తీరును ఎలా అయితే.. తప్పుబట్టిందో.. ఇప్పుడు కూటమి సర్కారును కేవలం ఐదు మాసాల్లోనే ప్రశ్నించింది. ఇది ప్రభుత్వ పనితీరును, సినీయర్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును ఇబ్బందిలోకి నెట్టే పరిణామమే. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్న పోస్టులు పెడుతున్న వారిపై సర్కారు చర్యలు తీసుకుంటోంది. అయితే.. ఈ క్రమంలో నిందితులుగా బావిస్తున్న వారిని అర్ధరాత్రి అదుపులోకి తీసుకుంటున్నారు. ఇళ్లలో వారికి కనీస సమాచారం ఇవ్వకుండానే వేర్వేరు ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనికితోడు వారిని ఎక్కడ ఉంచుతున్నారో.. ఏం చేస్తున్నారో.. కూడా సమచారం ఇవ్వడం లేదు. ఈ పరిణామాలతో హైకోర్టు హెబియస్ కార్పస్(తమ వారిని కోర్టులో హాజరు పరిచేలా ఆదేశించాలని) పిటిషన్లు దాఖలయ్యారు. సుమారు 40 పిటిషన్లు దాఖలు కావడం .. హైకోర్టు చరిత్రలో ఇదే మొదటి సారి. దీంతో సర్కారుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమ నిర్బంధాలు పెరిగిపోతున్నాయని.. ఇలా ఎందుకు జరుగుతోందని, పోలీసులకు చట్టం గురించి పాఠాలు చెప్పాల్సిన అవసరం, అవగాహన కల్పించాల్సిన అవసరం వచ్చిందని కోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. ఇది.. చంద్రబాబు వంటి సీనియర్ ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్రంలో తగదనేది ప్రజాస్వామ్య వాదులు చెబుతున్న మాట. గతంలో జగన్ ఉన్నప్పుడు కూడా ఇలానే జరిగితే.. అందరూ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్కారు తన విధానాన్ని సమీక్షించుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## గల్ఫ్ బాధితుల జీవితాల్లో వెలుగులు నింపిన మంత్రి నారా లోకేశ్



అమరావతి : రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి అధికారంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ నేటి యువతకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారు మంత్రి నారా లోకేశ్. సమస్య ఏదైనా తన వద్దకు వచ్చిన వెంటనే స్పందించడం, పరిష్కారం అయ్యే వరకూ వెంటపడటం ఆయన నిబద్ధతకు అద్దం పడుతోంది. చాలీచాలని ఆదాయంతో బతుకు భారంగా మారిన కొందరు సగటు జీవులు కష్టాల కడలి నుంచి గట్టేందుకు ఎడారి దేశాలకు వెళ్లి ఏజంట్ల చేతిలో మోసపోగా, నేనున్నానంటూ వారికి ఆపన్నహస్తం హస్తం అందిస్తున్నారు లోకేశ్. ఏజంట్ల మోసానికి గురై గల్ఫ్‌లో చిక్కుకున్న దాదాపు 20మందిని స్వస్థలాలకు రప్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. తాము ఇబ్బందుల్లో ఉన్నామని వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా మెసేజ్ అందిన వెంటనే లోకేశ్ మెరుపువేగంతో స్పందించారు. ప్రభుత్వ పరంగానే గాక తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పనిచేసే ఎన్ఆర్ఐ టీడీపీ బృందాలను రంగంలోకి దించి ఎడారి కష్టాల నుంచి గట్టెక్కించారు. అక్కడ తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితులను తలచుకుంటున్న బాధితులు ముగిసి పోయిందనుకున్న తమ జీవితాలకు మంత్రి లోకేశ్ ప్రాణం పోశారని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నారు. ప్రజాసేవ చేయాలంటే కేవలం అధికారం మాత్రమే ఉంటే సరిపోదని, ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే మంచి మనసు కూడా ఉండాలని లోకేశ్ నిరూపించారు.

**మంత్రి లోకేశ్‌కు జీవితాంతం రుణపడి ఉంటా!**

ఆర్థిక పరిస్థితి బాగోలేక కుటుంబాన్ని పోషించుకోవడం కోసం కువైట్ వెళ్లాను. కనుచూపు మేరలో ఎటువంటి జనావాసాలు లేని ఎడారి ప్రాంతంలో గుర్రాలు, ఒంటెలు, కుక్కలు వంటి పెంపుడు జంతువులకు ఆహారం, నీరు అందించే పని నాకు ఇచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ షెడ్లలో ఉండటానికి ఎటువంటి కనీస సౌకర్యాలు లేవు. 50 డిగ్రీలకు పైగా మండే ఎండల్లో నీటి కోసం నేను 2 కి.మీ.ల దూరం వెళ్లాల్సి వచ్చేది. నాకు సరిగా భోజనం కూడా పెట్టేవారు కాదు. నా భార్య, బిడ్డలు గుర్తొచ్చి ఏడ్చేవాడ్ని. అక్కడ నా గోడు వినే నాథుడే లేడు. నా జీవితం ఆ ఎడారిలోనే ముగిసిపోతుందని అనుకున్నాను. నా కష్టాలను సెల్‌ఫోన్‌లో వీడియో తీసి రాష్ట్రంలో ఉన్న నా మిత్రులకు పంపాను. సోషల్ మీడియా ద్వారా నా కష్టాలను తెలుసుకున్న మంత్రి లోకేశ్ వెంటనే స్పందించారు. వారి టీమ్ సభ్యులు నేను ఉన్న ప్రాంతాన్ని కనుగొన్నారు. ఏజంట్లు నన్ను మోసం చేసిన విషయాన్ని వారికి చెప్పాను. వెంటనే వారు ఎంబసీతో మాట్లాడి నన్ను స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేశారు. నన్ను కువైట్ ఎడారి కష్టాల నుంచి బయటకు తెచ్చి పునర్జన్మ నిచ్చిన మంత్రి లోకేశ్‌కు జీవితాంతం రుణపడి ఉంటాను.

# రైతు భరోసా ఇచ్చామని చెప్పగలరా.. కాంగ్రెస్ మోసాలపై నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్: రేవంత్ రెడ్డి రుణమాఫీ బోగస్, రైతుబంధు బోగస్, వరికి బోనస్ బోగస్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు విమర్శించారు. మహారాష్ట్రకు వెళ్లి అన్ని అబద్ధాలే ప్రచారం చేస్తున్నాడని.. మొదటి సంతకం ఏకకాలంలో రుణమాఫీ అన్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీపై మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 2023 రుణమాఫీ చేస్తామని మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. 42 లక్షల మందికి రూ.31 వేల కోట్ల చేస్తామని.. రూ.17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. రుణమాఫీ చేశామని ట్విట్టర్‌లో ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. 40 లక్షలు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో పెట్టి మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. రుణమాఫీ 7 నెలలు ఆలస్యం చేసి రైతులపై వడ్డీల భారం మోపింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. బ్యాంకులు ముక్కుపిండి రైతుల నుంచి వడ్డీలు వసూలు చేశాయని.. ప్రభుత్వం ఆలస్యం చేయటంతో రైతులపై వడ్డీ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలకు అబద్ధాలు కాదు తెలంగాణలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని నిజాన్ని చెప్పాలని హితవుపలికారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. రైతు భరోసా ఇచ్చామని చెప్పగలరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఇచ్చారా.. రైతు కూలీలకు ఇచ్చిన హామీ ఇవ్వలేదని చెప్పాలన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న వడ్లను ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు తక్కువ రేటుకు దళారులకు అమ్ముకునే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడైనా బోనస్ వస్తుందా రేవంత్ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా వడ్లు కొనే పరిస్థితి లేదని హరీశ్‌రావు అన్నారు. మద్దతు ధరకు వడ్లు కొనకపోవటంతో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.1900కే వడ్లు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్ని వడ్లకు ఎంఎస్పీ, బోనస్ ఇస్తున్నానని ప్రకటించాడని అన్నారు. రేవంత్ రెడ్డి అసమర్థత పాలనకు రోడ్ల మీద ఉన్న వరి కుప్పలే సాక్ష్యమని మండిపడ్డారు. బోనస్ ఇచ్చానని బోగస్ మాటలు మాట్లాడాడని విమర్శించారు. అన్ని వర్గాలను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగత యువతకు ఇస్తానన్న రూ. 4 వేల భృతి ఏమైందని ప్రశ్నించారు. మహారాష్ట్రలో యువతను మోసం చేసే ప్రయత్నం చేశారని అన్నారు. ఎన్నికల హామీలను ఎగవేయటమే కాంగ్రెస్ నైజంగా మారిందని అన్నారు. రేవంత్ ఇస్తామన్న గ్యారెంటీలు ఒక్కటీ అమలు చేయలేదని అన్నారు. గెలిచేదాకా గ్యారెంటీలు.. గెలిచిన తర్వాత గ్యారెంటీలు గ్యారేజీకి అని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం గ్యారెంటీల వల.

గెలిచాకా కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓటర్లు విలవిల అని విమర్శించారు.

కాంగ్రెస్ పాలనలో పోలీసు కానిస్టేబుల్స్ రోడ్ల మీదికి వచ్చే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. హాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు. సోనియమ్మ మాట.. రాహుల్ గాంధీ మాట అంటూ హామీలిచ్చారని.. ఇప్పుడా గాంధీలు ఎక్కడికి పోయారో తెలియదని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పేదానికి.. చేసేదానికి పొంతనలేదని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఇప్పటి వరకు జీవో ఇవ్వలేదని అన్నారు. వడ్డీ లేని రుణం రూ. 5 లక్షల వరకే ఉందని.. ప్రతీ అప్పుకు వడ్డీ లేని రుణం వర్తిస్తుందో చెప్పాలని నిలదీశారు. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుల ఉచిత నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆర్ అని అన్నారు. దీన్ని కూడా కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ నిజాలు చెబుతున్నా అని చెప్పి పచ్చి అబద్ధాలు చెప్పారని అన్నారు. రేవంత్ నోరు విప్పితే అన్ని అబద్ధాలే అని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల్ని రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికలకు రేవంతే డబ్బులు సమకూర్చుతున్నారని అన్నారు. పాలన గాలికి వదిలి.. మంత్రులు రాష్ట్రాల బాట పట్టారని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ డబ్బును రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంపుతున్నాడని తెలిపారు. మహారాష్ట్రలో ఏ పార్టీకి అనుకూలంగా.. వ్యతిరేకంగా ప్రచారం చేయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై వాస్తవాలు చెప్పటం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.

# 13000వేలజనాభా ఉన్నా ములుగు మున్సిపాలిటీ ప్రకటించుకున్నా మంత్రికి 20138 జనాభా ఉన్నా ఏటూరునాగారం గుర్తులేదా

డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం /నవంబర్ 10(జనం రిపోర్టర్): ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఏటూరునాగారం గ్రామ పంచాయితీ కి మున్సిపాలిటీ కావడానికి అన్ని అర్హతాలు ఉన్నప్పడికి నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి ఆదరించడం లేదాని అన్నారు. తెలంగాణ మున్సిపాలిటీ 2018 ములుగు జనాభా 2011 జనాభా ప్రాతిపదికన చూస్తే 13000వేల జనాభా కలిగి ఉన్నా ములుగు మున్సిపాలిటీ గా ప్రకటించుకున్నా నాటి ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కి ఏటూరునాగారం జనాభా 21038 కలిగి ఉన్నా గ్రామపంచాయతీ ఎందుకు గుర్తుకు రాలేదో చెప్పాలని అన్నారు అదేవిదంగా గ్రామపంచాయతీ గృహాలు 4157 ఉన్నాయి విధులు 500 సీసీ రోడ్లు170 మెట్టల్ రోడ్లు 40 కంకర రోడ్లు 40 సీసీ డ్రైనేజిలు 234 లు సైడ్ కాలువలు 6 ఉన్నాయి ప్రభుత్వ సంస్థలు ఐటీడీఏ పరిస్ట్ ఆపీస్ పంచాయతీ రాజ్ ఆపీస్ అసిస్టెంట్ అప్ పోల్సీ ఆపీస్ ప్రాధమిక ఆరోగ్యం కేంద్రం డిగ్రీకళాశాల పశువుల వైద్యశాల ప్రభుత్వం ఆపీస్ లు కానీ పాఠశాలలు కు అన్ని ప్రాంతాలకు కేంద్ర బిందువు గా ఉండడం వలన ఏటూరునాగారం లో బిజినెస్ చేసే అవకాశం ఉన్నందుకు ఏటూరునాగారం మున్సిపాలిటీ అవుతే అభివృద్ధి వేగవంతం అయ్యే అవకాశం ఉంటదని అన్నారు ఇప్పటికైనా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశుసంక్షమా మంత్రి ఏటూరునాగారం గ్రామపంచాయతీ పైన పక్ష పాత ధోరణి చూపకుండా ములుగు తో పాటే మున్సిపాలిటీగా ప్రకటించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్ ను భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి తో పాటు పార్టీ కార్పొరేటర్లు కమీషనర్ ను మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు



నిజామాబాద్ నవంబర్ 10:(జనం రిపోర్టర్ ప్రతినిధి) నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ను ఈరోజు భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి , భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లతో కలిసి మర్యాద పూర్వకంగా భేటీ అయి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కార్పోరేటర్లంతా సహకరిస్తామన్నారు. డివిజన్లలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గత కమిషనర్ ప్రతీ డివిజన్ కి తాత్కాలికంగా 25 చొప్పున వీధి దీపాలు అందజేస్తామని తెలిపారని, కావున అది అమలయ్యేలా చొరవ చూపాలన్నారు. అంతేకాకుండా డివిజన్ కి 25 లక్షల చొప్పున ఫండ్ కేటాయించాలని, కౌన్సిల్ సమావేశాన్ని త్వరగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి వెంట డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవళిక, భాజపా నాయకులు ఇప్పకాయల కిషోర్, పంచ రెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్న

# వన్ టౌన్ హెచ్ ఓ రఘుపతి



నిజామాబాద్ జిల్లా /నవంబర్ 10(జనం రిపోర్టర్): నిజామాబాద్ నగరంలో పిడిఎస్ గోదాం పై ఒకటవ టౌన్ పోలిస్తూ దాడి చేశారు. శనివారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు వన్ టౌన్ హెచ్ ఓ రఘుపతి ఆధ్వర్యంలో లోని సుల్తాన్ సమీర్ అనే ఇద్దరు పిడిఎస్ వ్యాపారం కు నిర్వహకులు కు సంబంధించిన గోదాం ముందు డీసీఎం ( ఏపీ 2 ఎక్స్ 5752) లారీలో తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి2024 కిలో సుమారు రెండు టన్నుల బియ్యంను లారీల లో మరియు డీసీఎం ల లో ఒక రి సైక్లింగ్ కోసం కోసం లేదా రైస్ మిల్లులకు పురుగు రాష్ట్రాలకు తరలించడం ఇక్కడ నిత్యం జరిగే తంతు. బత నెలలో సుల్తాన్ అండ్ సుమీర్ సోదరులపై మాక్లూర్ పోలీస్ స్టేషన్లో విజయలక్ష్మి ఇండస్ట్రీ నిర్వాహకపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యాయి. నెలరోజుల వ్యవధిలో రెండుసార్లు పోలీసులకు పిడిఎఫ్ తందా నిర్వాహకులకు పట్టు పడడం విశేషం.

## తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీ ఏర్పాటు




పొన్నూరు /నవంబర్ 10(జనం రిపోర్టర్): జర్నలిస్ట్ సంక్షేమం అభివృద్ధి కోసం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రంగనాయకులు అన్నారు. ఆదివారం గుంటూరు అరండల్ పేట లోని ఒక ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు పలు ప్రోత్సాహ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిజంలో ప్రతిభ కనబరిచిన విలేకరులకు పురస్కారాలతో పాటు పలు రివార్డులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనముగా జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులుగా వాసిమల్ల రాజేష్, ప్రధాన కార్యదర్శిగా షేక్. లాల్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్ వి.సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా శ్రీపాటి వెంకటేశ్వర్లు, ట్రెజరరుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా మణికుమార్, జాయింట్ సెక్రటరీగా భాస్కర్, కమిటీ సభ్యులుగా శివయ్య, శంకర్, రామారావు, కాలేషా, వీరనారాయణ, హరి ఏకగ్రీవ నియామకం జరిగింది.

## పొన్నూరులో దళిత యువకుడు దారుణ హత్య..

కులాహంకారంతో హత్య చేశారని ఆరోపణలు..
మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని దళిత సంఘాల ఆందోళన.
విచారణ చేపట్టిన పోలీసులు..



పొన్నూరు /నవంబర్ 10(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన నక్కల దేవరాజ్ వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఆదివారం ఉదయం గ్రామ శివారు పంట పొలాలో శవమై కనిపించాడు.దేవరాజ్ హత్యకు గురయ్యాడని కుటుంబ సభ్యుల తోపాటు కాలనీవాసులు ఆదివారం జి బి సి రోడ్డు పై ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న తెనాలి డిఎస్పి జనార్దన్ రావు ,పొన్నూరు రూరల్ సీఐ కోటేశ్వరరావు సిబ్బందితో కలిసి వెళ్లి ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి ఆందోళన విరవింప చేశారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తామని వారు హామీ ఇచ్చారు. మృతుడు దేవరాజ్ పార్థివ దేహాన్ని ప్రభుత్వ వైద్యశాలలో రాష్ట్ర మాల యువసేన అధ్యక్షుడు పొందుగల చైతన్య సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వ వైద్యశాల వద్ద ఆందోళన చేపట్టి అనంతరం మీడియాతో మాట్లాడారు.నిందితులపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి మృతుడి కుటుంబానికి 5ఎకరాల భూమితోపాటు 50లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకూ ఆందోళన చేపడుతామన్నారు.

## నేడు కలెక్టరేట్ ధర్నా ను విజయవంతం చేయండి: ఆరేటి



పొన్నూరు నవంబర్ 10. జనం రిపోర్టర్: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపుమేరకు నేడు సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పొన్నూరు నియోజకవర్గం ఏఐటీయూసీ కార్యదర్శి ఆరేటి రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వమే ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయాలని ,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.

## లక్ష్మీ నరసింహ ఆలయ నిర్మాణానికి సహకారం



నార్పల /నవంబర్ 10(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మితమవుతున్న శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ నిర్మాణానికి దాతలు ఉదారంగా ఆర్థిక చేత అందిస్తూ తమ ధాతృత్వాన్ని చూపుతున్నారు. మండల కేంద్రంలోని టిడిపి మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఆంజనేయులు 15 వేల ఆర్థిక సాయాన్ని లక్ష్మీనరసింహ ఆలయ నిర్మాణానికి అందించారు. అలాగే టిడిపి మండల నాయకులు ఆకుల బాబు 20 వేల ఆర్థిక సాయాన్ని ఆలయ నిర్మాణానికి అందించి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్రస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గాజులబావి పెద్దమ్మ వార్షికోత్సవం



నార్పల /నవంబర్ 10(జనం రిపోర్టర్): మండలం పరిధిలోని చామలూరు గ్రామ పొలాల్లో వెలసిన గాజుల బావి పెద్దమ్మ తల్లి 13వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులతోపాటు, సమీప గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, పూలగుంప ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో ప్రజలు విశేషంగా పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. చెక్కభజన, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. సమీప గ్రామాల నుంచి భక్తాతలు విశేషంగా పాల్గొని గాజుబావి పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో టిడిపి నేత ఆకుల బాబు



నార్పల /నవంబర్ 10(జనం రిపోర్టర్): మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు ఇటీవల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆ ఆదివారం అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుని టిడిపి నాయకులు ఆకుల బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయనతో పాటు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఇస్మాయిల్, ప్రదీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్ బ్లాక్ లను అకస్మికంగా తనిఖీ నిర్వహించిన జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు..



రంగారెడ్డి జిల్లా. శేర్లింగంపల్లి నియోజకవర్గం. నవంబర్ 10, (జనం రిపోర్టర్): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే లో భాగం గా ఆదివారం చందానగర్ సర్కిల్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో కుటుంబాల వారీగా వివరాల సేకరణకు సుపర్వైసర్లు మరియు ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ఎన్యూమరేటర్ బ్లాక్ లలో సర్వే కొనసాగిస్తున్నారు. సర్కిల్ పరిధి లోని చందానగర్ వార్డ్ నందు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,నివాసం నందు సర్కిల్ పర్యవేక్షకులు( అబ్జర్వర్) ప్రధాన కార్యాలయం నుండి మయాంక్ మిట్టల్ ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి, ఎన్యూమరేటర్ బ్లాక్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్, మాట్లాడుతూ. ఈ కుటుంబ సర్వే లో భాగంగా ప్రతి ఎన్యుమరెటర్,సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులము, వివరములు జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకం లో సూచించిన ప్రకారం పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. ప్రతి రోజు సంబధిత నాలుగు వార్డుల ఇంచార్జిలు, సుపర్వైసర్లు పది శాతం ఎన్యూమరేటర్ల నమోదును క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి ఎన్యుమరేటర్లకు తగు మార్గదర్శకత్వం చేయాలని ఆదేశించడం జరిగింది. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాలు మొదలైన వారు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ ఈ సందర్బంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్కిల్ ప్రాజెక్ట అధికారిని ఉషా రాణి, ఏ ఎం సి లు విజయ్ కుమార్, కృష్ణ, పాల్గొన్నారు..

## చాగలమర్రి వారి వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల



(కనిగిరి నవంబర్ 10 జనం రిపోర్టర్ ): చాగలమర్రి జీవరత్నం ఏమెలమ్మ ల కుమారుడు చాగలమర్రి మేరీకుమార్ వెడ్స్ అశ్విని ల వివాహ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ వేడుకల్లో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి దాంపత్యం కలకాలం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాగలమర్రి మోషే, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల రెడ్డి, హనుమంతునిపాడు సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, రాళ్లపల్లి సర్పంచ్ గోన జేమ్స్,పాణ్యం వెంకట మురళీకృష్ణ, సైకం రమణారెడ్డి, అహరోను, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ని

# కలిసిన సంగాల విక్టరీ బాబు



హసన్ పర్తి మండలం /నవంబర్ 10(జనం రిపోర్టర్): గజ్వేల్ నియోజకవర్గం (కేసిఆర్ ఫామ్ హౌస్) : హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూర్వపు రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసిఆర్ ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని వారి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా సంగాల విక్టరీ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం వర్ధన్నపేట ఇన్చార్జి పదవిలో ఎవరూ లేనందున ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన వర్ధన్నపేట ఇన్చార్జి పదవిని తనకు కేటాయించాలని కేసిఆర్ కి వినతి పత్రం అందజేశారు.తను ఉద్యమం నుండి క్రియాశీలకంగా రాజకీయాలలో ఉన్నానని మరియు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన వాడిగా గుర్తింపు ఉందని తెలిపాడు.మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి పనులు ప్రతి కుటుంబానికి, ప్రజలకు చేరేటట్లు తన వంతుగా చాలా కృషి చేశానని తెలిపారు. సాధారణ మరియు ఉప ఎన్నికల్లో లో ఇన్చార్జి గా వ్యవహరించిన ప్రతీ చోటా విజయానికి తోడ్పడుతూ, తన మార్క్ చూపించినట్టుగా తెలిపారు. ఈ విషయాలు విన్న కేసిఆర్ సానుకూలంగా స్పందించి తొందర్లో నిర్ణస్తాము అని తెలిపారు.

## ఉపాధ్యాయుడు రమేష్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



పొన్నూరు నవంబర్ 10. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డాక్టర్ చెన్నం శెట్టి రమేష్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికైనట్లు మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్లో జరిగే అవార్డుల ప్రధానోత్సవం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రమేష్ ను మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ




బాపట్ల /నవంబర్ 10(జనం రిపోర్టర్): బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లో సాఫ్ట్వేర్ రంగం లో ఎమర్జింగ్ ఏరియా అయినటువంటి ఆగ్మెంటెడ్ రియాలిటీ మరియు వర్చ్యువల్ రియాలిటీ టాపిక్ మీద ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం లో 3 రోజుల పాటు వర్కుషాప్ ను విజయవంతంగా నిర్వహించారు. ఇనాగరేషన్ సెర్మనీలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇటువంటి వర్కుషాప్ లతో ఇప్పటి కాలానికి సరిపడే నాలెడ్జి పొందవచ్చని మరియు ఇటువంటి ఎమర్జింగ్ ఏరియాలలో వర్కుషాపులు ప్రోత్సహిస్తామని, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతామని చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ దొప్పలపూడి రామ మోహన రావు, సెక్రటరీ మనం నాగేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్ ఈ వర్కుషాప్ ఎంతో ఉపయోగమని చెప్పారు. విభాగాధిపతి నల్లూరి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ తమ విభాగం లో ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీ ఏరియాలలో కొత్త విషయాల పై వర్కుషాప్ నిర్వహించటంలో ప్రోత్సహిస్తున్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ మానెజ్మెంట్ సభ్యులకు కృతజ్ఞత తెలియచేసారు. ప్రిన్సిపాల్ షేక్ నజీర్ ఇటువంటి వర్కుషాపులకు ఎప్పుడు మద్దతు ఇస్తామని చెప్పారు. ఈ వర్కుషాప్ లో సాంకేతిక నిపుణులుగా జి రామ కృష్ణ, టెక్ లీడ్. జి సూర్య బాలాజీ, డెవలపర్, టెక్ మహేంద్ర మరియు పోసి బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తకులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కళ్ళగుంట సురేష్ కుమార్ మరియు నంబూరి శ్రీనివాస రావు వ్యవహరించారు.

## ఈనెల 13వ తేదీ వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం



రేపల్లె నవంబర్ 10 జనం రిపోర్టర్: ఈ నెల 13వ తేదీ పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణమండపం లో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు సమావేశం జరుగుతుందని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ డాక్టర్ ఈ ఊరి గణేష్ తెలియజేశారు . బుధవారం రోజున జరగబోయే నియోజకవర్గం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం గురించి నగరం పుడివాడ పంచాయతీ నాయకులతో చర్చిస్తున్న మన రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ డా" ఈవూరు గణేష్ కార్యకర్తల సమావేశానికి నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## రైన రాయిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



హసన్ పర్తి మండలం /నవంబర్ 10(జనం రిపోర్టర్): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ పెరమండ్ల రామకృష్ణ శాలిని గార్ల కుమార్తె రైనా రాయి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కుమారుడు శ్రేయాన్స్ రాయి దోతి కట్టుట ఫంక్షన్ లో వీరిని ఆశీర్వదించిన వారు పరకాల అసెంబ్లీ శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, పరకాల మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మ కంతి చంద్రమౌళి, ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్తూరి రత్నాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## వర్కింగ్ ప్రెసిడెంట్ గా అభిలాష్. నియామకం



హసన్ పర్తి మండలం నవంబర్ 10 జనం రిపోర్టర్: ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యూ ఈ ఓ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అడ్డూరి అభిలాషను నియమించినట్లు సంస్థ చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ తెలిపారు. ఆదివారం హనుమకొండ లోని ఓ హనుమకొండలో ఫంక్షన్ హాల్ ఫంక్షన్ హాల్ లో సంస్థ ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ సంస్థ సభ్యుల నుద్దేశించి మాట్లాడారు.సంస్థ అభివృద్ధికి పాటుపడాలని అదేవిధంగా మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల జరుగుతున్నటువంటి అత్యాచారాలను అరికట్టుటకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్,కోశాధికారి ,రాష్ట్ర అధ్యక్షుడు సంపేట సుధాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ,ఎస్సి సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు విన్నకోట గోవర్ధన్, హసన్పర్తి మండల అధ్యక్షుడు నద్దునూరి బాబు,శ్యామ్ , కోటి, ఆనంద్ కుమార్ , నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు యాదగిరి, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు అందరు సహకరించాలి

### నిర్లక్ష్యంగా రోడ్లపై పశువులను వదిలే వారిపై చర్యలు తీసుకుంటాం

### సిఐ ఖాజావలి ఎస్ఐ టి శ్రీరామ్




(కనిగిరి నవంబర్ 10 జనంరిపోర్టర్ ): ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలి అన్నారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని శ్రీనివాస థియేటర్లో ఎస్ఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో వ్యాపార యజమానులకు వాహనదారులకు ట్రాఫిక్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ ఖాజావలి మాట్లాడుతూ వ్యాపారస్తులు, దుకాణదారులు షాపులు వెలుపల సీసీ కెమెరాలు నో పార్కింగ్ బోర్డులను పెట్టుకోవాలని వారికి సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో రెండు వారాలు ఒకవైపు మరో రెండు వారాలు ఇంకో వైపు వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై పశువులను వదిలే యజమానులపై చర్యలు చేపడతామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.



## పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కొలేటరల్ అవార్డ్స్ 2024 మూడు విశిష్ట అవార్డులు అందుకున్న రామగుండం ఎన్టీపీసీ....




రామగుండం **/నవంబర్ 10(జనం రిపోర్టర్):** రామగుండం ఎన్టీపీసీ పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కొలేటరల్ అవార్డ్స్ 2024 మూడు ప్రతిష్టాత్మక విజయాలతో మెరిసింది, ఎన్టీపీసీ రామగుండం గర్వించదగిన తరుణంలో, సంస్థ పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కొలేటరల్ అవార్డ్స్ 2024లో మూడు విశిష్ట అవార్డులతో సత్కరించింది. నవంబర్ 9న. అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. 2024, మంగళూరు లోని మోతీ మహల్ వద్ద, కర్నాటక. ఈ ప్రశంసలలో అంతర్గత కమ్యూనికేషన్ ప్రచారానికి గోల్డ్ అవార్డ్, కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎక్సలెన్స్‌లో కాంస్య అవార్డు, మ్యూజిక్ వీడియో విభాగంలో కన్సోలేషన్ అవార్డు ఉన్నాయి. రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు (సౌత్) రామగుండం తెలంగాణ టీమ్ మొత్తానికి అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను సాధించేందుకు వారిని ప్రోత్సహించారు. ఈ అవార్డులు ఎన్టీపీసీ రామగుండం యొక్క అంకితభావాన్ని, వినూత్న స్ఫూర్తిని వివరించారు.మార్గనిర్దేశకుడు, నిర్మాత రవికిరణ్.ఎన్టీపీసీ రామగుండం కు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి రూపాలీ రంజన్ సంస్థ తరపున అవార్డులను అందుకున్నారు. ఈ విజయాలు రామగుండం ఎన్టీపీసీ తన ఉద్యోగులు, వాటాదారులతో ప్రతిధ్వనించడమే కాకుండా ప్రభావవంతమైన కమ్యూనికేషన్ ప్రచారాలను రూపొందించడంలో అవిశ్రాంత ప్రయత్నాలను నిర్వర్తించారు. పరిశ్రమలో కమ్యూనికేషన్. ఈ గుర్తింపు సుస్థిర వృద్ధికి పారదర్శకమైన, ప్రభావవంతమైన కమ్యూనికేషన్‌ను పెంపొందించడానికి కట్టుబడి, రంగంలో అగ్రగామిగా ఉన్న ఎన్టీపీసీ రామగుండం యొక్క కీర్తిని మరింత సుస్థిరం చేస్తుందనీ తెలిపారు.

## కొత్తపల్లి కి అభినందనలు వెల్లువ.

### కొత్తపల్లికి పుష్పగుచ్చం అందించి అభినందిస్తున్న అభిమానులు



మొగల్తూరు,నవంబర్ 10 జనం రిపోర్టర్: రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడును రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మండలంలోని ఆయన అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. శేరేపాలెం సర్పంచ్ తణుకుల మునేశ్వరరావు, కొత్త పాలెం మాజీ సర్పంచ్ లోకం జనార్ధనరావు, నియోజకవర్గ చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల ఉపాధ్యక్షుడు దూసనపూడి కోటేశ్వరరావు, సొసైటీ మాజీ డైరక్టర్ మైలాబత్తుల రాంబాబులు విజయవాడలోని కొత్తపల్లి కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

# సందడిగా విజ్ఞాన్స్ పూర్వ ఉపాధ్యాయుల సమ్మేళనం



పొన్నూరు నవంబర్ 10. జనం రిపోర్టర్: ఆనాటి జ్ఞాపకాలు నుంచి నేటి కుటుంబ పరిస్థితుల వరకు పలకరింపులు... పులకరింతలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూర్వ ఉపాధ్యాయుల సందడికి వేదికయ్యింది. విజ్ఞాన్ హైస్కూల్‌లో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులందరూ తమ కుటుంబ సభ్యులతో ఆదివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కలిసారు. నాలుగు దశాబ్దాల అనంతరం కలిసిన వారంతా సందడిగా, సరదాగా, హుషారుగా గడిపారు. ఎవరెక్కడ స్థిరపడ్డారో తెలియజేయడంతో పాటు మిత్రులందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వీయ చిత్రాలు, బృంద చిత్రాలు దిగారు. గడిచిన రోజులను గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరూ కొత్త అనుభూతికి లోనయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్ విద్యాసంస్థలు ఈరోజు ఇంత ఉన్నత స్థాయికి ఎదిగి అభివృద్ధి పథంలో నడవడానికి కృషి చేసిన మీరందరూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఈరోజు ఇక్కడ పూర్వ ఉపాధ్యాయుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.





విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఎదుగదలకు మీరందరూ ఫౌండర్స్‌గాను, వెన్నెముకగాను నిలిచారన్నారు. విజ్ఞాన్ సంస్థలు నెలకొల్పిన మొదటి రోజుల్లో మీరు విద్యార్థులకు బోధించిన చదువు, క్రమశిక్షణ, విలువలు, పద్ధతులను ఎన్నటికీ మరువలేనిదన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే అపూర్వ కలయికలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన అందరి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు అందరిలో నూతన ఉత్సాహం, ఉత్తేజం, శక్తి రావడంతో పాటు మానసిక, ఆరోగ్య పరిస్థితి మెరుగవుతుందన్నారు. అలాగే జీవితంలో మనం పాటించే విలువలను బట్టే మన ఎదుగుదల అనేది ఉంటుందనేది ఎప్పటికీ మరువకూడదన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నాకు స్కూల్‌లో పాఠాలు బోధించిన మిమ్మల్ని ఇక్కడ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉండాలని తెలిపారు. మీరందరు ఇచ్చిన సహకారంతో ప్రస్తుతం విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రముఖ విద్యాసంస్థలతో పోటీపడే స్థాయిలో నిలబడిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ అనతికాలంలోనే ప్రతిష్టాత్మకమైన నాక్ ఏం గ్రేడ్, ఎన్ఐఆర్ఎఫ్‌లో 72వ ర్యాంక్, రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటి వరకు ఎవరూ సాధించని అబెట్ అక్రిడిటేషన్ సాధించిడం, ఎన్‌బీఏ, క్యూఎస్ ఐ%-%గేజ్ ర్యాంకింగ్స్‌లో డైమండ్ రేటింగ్ వంటి అక్రిడిటేషన్లు సాధించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, పురపాలక టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామక్రిష్ణ, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ కమీషనర్ వీరభద్రరావు, చేబ్రోలు ఎంఈవో వెంకటేశ్వరరావు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఏ.శారద, కేఎస్ రామారావు, నారాయణ, ప్రసాదరావు, పాపకుమారి, నిర్మల, భాగ్యలక్ష్మి, సరళాదేవి, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కురుమూర్తి, మన్యకొండ దేవాలయాల రూపురేఖలను మారుస్తా

### దేవాలయాల అభివృద్ధికి సమగ్ర నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోరిన ముఖ్యమంత్రి

### ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకొని చరిత్ర హీనులుగా మిలిగిపోవద్దు

### మంత్రులతో కలిసి కురుమూర్తి స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### 110 కోట్లతో చేపట్టే ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం

### బహిరంగ సభలో భక్తులు ఉద్దేశించి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి





అమరచింత పాలమూరు జిల్లా చిన్న చింతకుంట **/నవంబర్ 10(జనం రిపోర్టర్):** ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకొని చరిత్ర హీనులుగా మిలిగిపోవద్దని ప్రతిపక్షాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఆదివారం ఆయన ఉమ్మడి పాలమూరు జిల్లాలోని చిన్నచితకుంట మండలం అమ్మాపురంలో వెలసిన కలియుగ వెంకటేశ్వరడు కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లలు చిన్నారెడ్డి పాలమూరు, దేవరకద్ర, మక్తల్ నారాయణపేట జిల్లాల ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి వాకిటి శ్రీహరి వర్నికా రెడ్డి లతో కలిసి కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. 110 కోట్ల రూపాయలతో చేపట్టే ఎలివేట్ కారిడార్ ఘాట్ రోడ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాలోని ప్రముఖ దేవాలయాలు జాతరలను అత్యంత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. మీరు ఇచ్చిన అధికారంతో ఈ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయాల అభివృద్ధి కోసం సమగ్ర నివేదికను తయారుచేసి తనకు పంపాలని కోరారు. కురుమూర్తి జాతరకు అవసరమైన పనులను అంచనాలు వేసి దేవాదాయ శాఖ తో సమన్వయం చేసుకొని సీఎం కార్యాలయానికి పంపించాలని ఆయన కోరారు. సమైక్య పాలనలో ప్రత్యేక తెలంగాణలో ఆలమూరు జిల్లా వలసలకు పెట్టింది పేరని అన్నారు. ఈ జిల్లాలో కిలోమీటర్ల కొద్ది కృష్ణానది ప్రవహిస్తున్న పాలమూరు జిల్లా కరువుతో విలవిలలాడు తుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రాజెక్టులు పూర్తికాక ఇప్పటికీ పాలమూరు ఉమ్మడి జిల్లాలలో వలసలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రెండుసార్లు కేసీఆర్ సీఎంగా ఉన్నా పరిశ్రమలు ఈ జిల్లాకు రాలేదని ఆరోపించారు. జూరాల, కోయిల్ సాగర్, నెట్టెంపాడు ,కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి పూర్తి కాకపోవడంతో వలసలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలనే సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ నమ్మిందని అన్నారు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి అయ్యేవరకు తాను విశ్రమించని అన్నారు. ఈ ప్రాంతంలో కృష్ణా నదినీళ్లను పారించి తన జిల్లాను





సస్యశ్యామలం చేసేందుకు కృత నిశ్చయంతో పని చేస్తున్నానని సీఎం అన్నారు. పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయ్యి ఈ జిల్లాలు పాడిపంటలతో పసిడి కాంతులతో కలకలలాడే దాక నిద్రపోనని అన్నారు. ప్రాజెక్టులు పూర్తి అవ్వాలంటే నిధుల ప్రవాహం కూడా కొనసాగాలని అందుకోసం సంబంధిత శాఖ అధికారులకు ఇప్పటికే ప్రతినెల సమీక్ష సమావేశాలు జరిపి ఆదేశాలిస్తున్నామని సీఎం అన్నారు. ఈ ప్రాంతంలో మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయడానికి వేగంగా అడుగులు పడుతున్నాయని అన్నారు. కృష్ణమ్మ ప్రవహిస్తున్నా మక్తల్ కోడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టులకు గత పాలకులు పైసా కూడా ఇచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తుంటే కొంతమంది దుర్మార్గులు అడ్డుకుంటున్నారని పరోక్షంగా ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జిల్లా వాసిగా తన జిల్లాలో అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు 6, 7 దశాబ్దాలుగా వెనుకబాటుకు గురవుతున్న నా జిల్లా అభివృద్ధిని అడ్డుపడితే ఈ జిల్లా ప్రజలు క్షమించరని హిత వు పలికారు. నా జిల్లా అభివృద్ధిని అడ్డుకోకండి అని అడ్డుపడితే చరిత్ర హీనులుగా మెలిగిపోతారని అన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం జిల్లా నుండి 12 మంది శాసనసభ్యులను మీరు ఇచ్చారని ప్రతిగా ఈ జిల్లాలోని ప్రతి గ్రామం తండాలలో బీటీ రోడ్డు మంజూరు చేస్తానని సీఎం అన్నారు. ఈ







జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా నిరుద్యోగాన్ని రూపుమాపుతానని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ ఉమ్మడి పాలమూరు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కురుమూర్తి దేవాలయ చైర్మన్ అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాలనీ కి దారేది..





పొన్నూరు నవంబర్ 10. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే దారి గుంతలమయంగా మారింది. కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి ఎరుకల వాడలో ఇరిగేషన్ కాలువ దగ్గర పెద్ద పెద్ద గుంతలు పడి ప్రమాద భరితంగా మారింది. ఈ ప్రాంతం నుంచి దాటి వెళ్లాలంటే కాలనీ వాసులకు ప్రాణ సంకటంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఎన్టీఆర్ కాలనీ, జగనన్న కాలనీ రెండు కలిపి 6 వేల కుటుంబాలు ప్రతిరోజు ఈ రహదారి నుంచి ప్రయాణిస్తుంటారు. ఇరిగేషన్ కాలువపై వంతెన సైడు బరమ్స్ విరిగిపోయి వంతెన అటు ఇటు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ ప్రాంతం నుంచి దాటి వెళ్లాలంటే ప్రాణ సంకటంగా మారిందని బహిరంగంగా విమర్శిస్తున్నారు. కాలనీలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావటంతో జిల్లా అధికారులు, శాసనసభ్యులు ,స్థానిక అధికారులు ఈ రహదారి నుంచే ప్రయాణిస్తుంటారు. అధికారులు రాకపోకలు సాగిస్తున్న సమస్యను పరిష్కరించకపోవడంతో కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు ఈ రహదారి ని మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## క్షత్రియ రాజ్ పుత్ వారు నిర్వహించిన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే....

### రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని ఘనంగా సన్మానించిన క్షత్రియ రాజ్ పుత్ సంఘం.....




రామగుండం/**నవంబర్ 10(జనం రిపోర్టర్):** హైదరాబాద్ లో రాజ్ పుత్ సంఘం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం దసరా, దీపావళి పండుగ ల సందర్భంగా క్షత్రియ రాజ్ పుత్ వారు ఈ సభను ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇందులో భాగంగా నన్ను ఆహ్వానించిన వారికి కృతజ్ఞతలు అని తెలిపారు . తెలంగాణ లో క్షత్రియ రాజ్ పుత్ సంఘం వారికి ప్రభుత్వం పక్షాన ఎలాంటి సౌకర్యాలు, అవసరాలు ఉన్న నాకు తెలియజేయండి అని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్షత్రియ రాజ్ పుత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రైతు గర్జన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్రపురం ఎక్స్ కార్పొరేటర్ అంజయ్య




పటాన్చెరువు నియోజకవర్గం, నవంబర్ 10, జనం రిపోర్టర్: మెదక్ జిల్లాలోని నరసాపూర్ నియోజకవర్గంలో కొల్చారం మండలంలో జరిగిన రైతు గర్జన కార్యక్రమంలో రైతులకు సంఘీభావం తెలుపుతూ రైతు గర్జనలో కూర్చున్న కార్పొరేటర్ అంజయ్య,ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు



కొల్చారం వెళ్తున్న సందర్భంగా ముత్తంగి రింగ్ రోడ్డు పైన రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ,మరియు బి ఆర్ ఎస్ వి కోఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్, శ్రావణ్ యాదవ్, పుట్నాల సత్యనారాయణ, శైలేష్, కార్యకర్తలు హాజరై హరీష్ రావు కు స్వాగతం పలికి శాలువాలతో



సత్కరించడం జరిగింది అక్కడినుంచి నర్సాపూర్ నియోజక వర్గం లోని కొల్చారంలో గర్జనలో పాల్గొని, తిరిగి వస్తూ వస్తూ రైతులు వద్ద కల్లాల వద్దకు వెళ్లి ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేస్తుందా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు, ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ,దేశపతి శ్రీనివాస్ చాలామంది టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు,

# తెలంగాణ రాష్ట్రము లోని వైష్ణవ క్షేత్రాలలో ప్రసిద్ధి క్షేత్రమైన అనంత పద్మనాభ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమపక..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవంబర్ 10( జనం రిపోర్టర్): జిల్లా లో అనంతగిరి హరిత రిసార్ట్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి కి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా జడ్జి డాక్టర్.సున్నం శ్రీనివాస్ రెడ్డిలు పూల మొక్క అందజేసి గౌరవంగాస్వాగతం పలికారు. అనంతరం పోలీస్ శాఖ



వారిచే గౌరవ వందనం స్వీకరించారు. అదేవిదంగా మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్యదేవస్థానం ఇఓ, ఆలయ అర్చకుల చేత పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదర్శన నిర్వహించి అనంత పద్మనాభ స్వామికి తులసి దళ సేవలు, అర్చనలు నిర్వహించారు. వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగనూర్ శ్రీనివాస్, ఆలయ ఇఓ నరేందర్, ప్రధాన అర్చకులు శేషగిరి, పద్మ నాభం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుకుదురులో పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహసిల్దార్.





పొన్నూరు నవంబర్ 10. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలోని 12వ పోలింగ్ కేంద్రాన్ని మండల తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు తొలగించుటకు ఫారం7, సవరణ బదలాయింపు పొందుటకు ఫారం 8 ధాఖాలు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే స్థానిక బి ఎల్ ఓ లను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితోపాటు బిఎల్వోలు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..



కరీంనగర్ బ్యూరో /నవంబర్ 10(జనం రిపోర్టర్): కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం నుండి సుల్తానాబాద్ కు గంట కుమార్,మోతే శివాజీ, అనే వ్యక్తులు ఆదివారం రోజు అక్రమంగా రెండు ఆటోలో తరలిస్తున్న 40 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పక్క సమాచారంతో చాకచక్యంగా పట్టుకున్న కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు..కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచార ఇవ్వాలని, టాస్క్ ఫోర్స్ పోలీసు వారు కోరారు.

# జలమండలి ఎం.డి అశోక్ రెడ్డి కలిసిన జిఎంఆర్, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి,

## జలమండలి ఎండికి విజ్ఞప్తి చేసిన పటాన్చెరువు ఎమ్మెల్యే,



పటాన్చెరు నియోజకవర్గం, నవంబర్ 10,(జనం రిపోర్టర్): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతీ నగర్, రామచంద్రపురం, పటాన్చెరు డివిజన్లో పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు 13 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ఆ శాఖ ఎండి అశోక్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్లో పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. బల్దియ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు, పాత కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. వీటితోపాటు గతంలో జలమండలికి కేటాయించిన ఆర్ హెచ్ సి ప్రాంతంలో ఆసుపత్రి సేవలు లేనందున స్థానిక అవసరాల కోసం జిహెచ్ఎంసి కి కేటాయించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# ఎన్టీపీసీ నిర్మించనున్న తెలంగాణ స్టేజ్ -? ప్లాంట్ కు ఈ నెల 29న ఇయరింగ్ లో ప్రజలందరిని పిలిచి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి.....

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి కె రాజన్న డిమాండ్....

**రామగుండం/నవంబర్ 10(జనం రిపోర్టర్):** ఆదివారం ఎన్టీపీసీ ఐఎఫ్టియు కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ కె రాజన్న జిల్లా కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశంలో లోని రాష్ట్రాలన్నీ థర్మ ల్ ప్రాజెక్టుల్ని ఏ ఒక్క రాష్ట్రం కూడా ఒప్పుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు అన్ని రాష్ట్రాలలో వ్యతిరేకిస్తున్నారు, ఇటువంటి తరుణంలో రామగుండం ఎన్టీపీసీలో తెలంగాణ 3%ఇ800=%2400 మెగావాట్ల ప్రాజెక్టులు తీసుకురావడం ఈ ప్రాంత ప్రజలు అనేక రకాలుగా జబ్బులకు గురి అయ్యే ప్రమాదం ఉంది, ఇప్పటికే తెలంగాణ 2%ఇ%800 1600 మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టు ఉండడం చేత, వాతావరణ కాలుష్యం పర్యావరణం దెబ్బతింటున్నాయి, పారిశ్రామిక ప్రాంత ప్రజలందరూ అనారోగ్యాలతో జీవిస్తున్నారు.ఇంత కాలుష్యం వెలుబడుతున్నప్పటికీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (కాలుష్య నివారణ మండలి) కానీ,ఎన్టీపీసీ యాజమాన్యం కానీ దీనిని నివారించే చర్యలు ఎక్కడా చేపట్టడం లేదు, ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలు అనేక రకాల వ్యాధులతో టీ బి, హాస్తమా, బిపి, షుగర్, క్యాన్సర్, శ్వాసకోశ ఇతరత్ర వ్యాధులతో బాధపడుతున్నారు, ఇటువంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం,ఎన్టీపీసీ యాజమాన్యం కొత్త థర్మల్ ప్రాజెక్టు విషయం లో పునరాలోచన చేయాలని కోరుతున్నాం. ఇప్పటికీ తెలంగాణ స్టేజి వన్ 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి వచ్చిన్నప్పటికీ భూ




నిర్వాసితులకు గాని, కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు గానీ, స్థానిక నిరుద్యోగులకు గానీ ఎన్టీపీసీ యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతుంది, ప్రస్తుతం 400 మంది భూనిర్వాసిత బాధితులు ఉన్నారు. వారికి వయోపరిమితి దాటిపోయినప్పటికీ వారి కుటుంబానికి ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు, రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో కొంతమంది కాంట్రాక్టర్లు తక్కువ కొటేషన్ తో టెండర్లు దక్కించుకొని ,ఒక్కో కాంట్రాక్టు ఉద్యోగానికి లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని పనిలో పెట్టుకుంటున్నారు. ఈ విషయంలో ఎన్టీపీసీ యాజమాన్యానికి తెలిసినా కూడా నివారించడంలో పూర్తి విఫలమైంది కాంట్రాక్టర్లు మారిన ప్రతిసారి కార్మికులను తొలగించి, కొత్త వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకొని పనిలో పెట్టుకునే పరిస్థితి నెలకొంది.ఎన్టీపీసీ లో జరుగుతున్న కుంభకోణం అర్ ఎఫ్ సి ఎల్ కన్నా మించి జరుగుతున్నది. ఈ విషయాలన్నిటి పైన ఎన్టీపీసీ యాజమాన్యం స్పందించి వెంటనే నివారించాలని, ఇకపై ఎన్టీపీసీ ప్రాజెక్టు లో కాంట్రాక్టు ఉద్యోగాలు స్తానిక నిరుద్యోగులకు, భూనిర్వాసితుల పిల్లలకు, కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు పారద ర్శకంగా ఇంటర్వ్యూ నిర్వహించి, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించాలని,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్టియు డిమాండ్ చేస్తుంది. అలాగే కొత్తగా వస్తున్నటువంటి థర్మల్ ప్రాజెక్టు 2400, మెగావాట్ల వందల థర్మల్ ప్రాజెక్టు విషయం లో, ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల విషయంలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు స్తానిక నిరుద్యోగులు, ట్రేడ్ యూనియన్లు, రాజకీయ ప్రజాస్వామిక వాదులు, అందరూ కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతున్నాం అని ఈ పత్రిక సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు చిలుక శంకర్, బి బుచ్చన్న, రాయమల్లు, వసంత్, బి కొమురయ్య, మెండె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు 25 వేల రూపాయల నిత్యవసర సరుకులు అందజేసిన జన సైనికులు



**కొయ్యలగూడెం/నవంబర్ 10 (జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తప్పగూడెంలో మూడు కుటుంబాలు నివాసం ఉంటున్న రెండు తాటకు ఇల్లు అగ్ని ప్రమాదంలో కాళీ బూడిద అయిపోయాయి విషయం తెలుసుకున్న జనసేన మండల అధ్యక్షులు తోట రవి సరిపల్లి సర్పంచ్ తాడేపల్లి గోపి జనసేన మండల ఉపాధ్యక్షులు అల్లం



సత్తిరాజు జనసేన మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు జనసైనికులు కార్యకర్తలు వెంటనే స్పందించి 25 వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులు దుస్తులు వంట సామాగ్రి దుప్పట్లు సహాయం చేయడం జరిగింది. ప్రమాదానికి కారణాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి ఇల్లు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని మండల అధ్యక్షులు తోట రవి మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాకారపు మధు పట్టపు రత్నకుమార్ తోటరామదండు మందపాటి రాజేష్ చెట్ల వెంకటరమణ అంకం రాంబాబు చెట్ల నరేంద్ర లక్కాజుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన సిరిసిల్ల రాజయ్య



హసన్ పర్తి మండలం **/నవంబర్ 10(జనం రిపోర్టర్):** మినీ ఫంక్షన్ హాల్ సమాజంలోని నిరుపేద వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు, ఆదివారం హసన్ పర్తి మండలం చింతగట్టు రింగ్ రోడ్డు ప్రక్కన తిరునారాయణాపురం స్వప్న కృపా సాగర్, దంపతులచే నిర్మించిన వినాయక మినీ ఫంక్షన్ హాల్ ను ఆదివారం సిరిసిల్ల రాజయ్య ప్రారంభించారు, ఫంక్షన్ హాల్ నిర్వాహకులు రాజయ్య తో పాటు స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ను శాలువతో ఘనంగా సన్మానించారు, అనంతరం సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ,ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం రాలేదని నిరుత్సాహం చెందకుండా తమకు అందుబాటులో ఉన్న స్వయం ఉపాధిగా అందరికీ ఉపయోగపడే విధంగా మినీ ఫంక్షన్ హాల్ చేపట్టడం అభినందనీయమని అన్నారు, ఆర్థికంగా వెనుకబడిన వారు విహాద%ొ

# వనపర్తి లో ప్రారంభమైన సిపిఎం జిల్లా మూడవ మహాసభలు



వనపర్తి అమరచింత **/నవంబర్ 10(జనం రిపోర్టర్):** సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 10న వీపనగండ్ల లో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతున్నది .దాన్ని జయప్రదం చేయాలని వనపర్తి నుండి సైకిల్ మోటార్ ర్యాలీ బయలుదేరింది. సైకిల్ మోటార్ ర్యాలీ వనపర్తి పట్టణంలో అంబేద్కర్ చౌక్ నుండి బయలుదేరి నుండి రాజీవ్ చౌక్, కొత్త బస్టాండు డిపో రోడ్డు మీదుగా ఈ ప్రదర్శన సైకిల్ మోటార్ ర్యాలీ జరిగి కేతపల్లి, కల్వరాళ్ల మీదుగా వీపనగండ్ల మండల కేంద్రానికి భారీ సైకిల్ మోటార్ ర్యాలీ చేరుకున్నది.ఈ సైకిల్ మోటార్ ర్యాలీ ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను ఊపి ప్రారంభించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం వనపర్తి జిల్లా మూడో మహాసభలు నవంబరు 10 ,11 తేదీల్లో వీపనగండ్ల లో ఘనంగా నిర్వహించబోతున్నమని తెలిపారు . ఈ బహిరంగ సభ తర్వాత ప్రతినిధి ల సభలు జరుగుతా ఉన్నాయని నవంబర్ 10న సాయంత్రం నాలుగు గంటలకు సిపిఎం భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతున్నదని ఈ బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం గారు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ గారు, టి. సాగర్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. బహిరంగ సభ అనంతరం ప్రతినిధుల సభ కొనసాగుతుందని నవంబర్ 11 సాయంత్రం దాకా ఈ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలను వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు , కార్మికులు, రైతులు, కూలీలు, వృత్తిదారులు పేదలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సైకిల్ మోటార్ ర్యాలీ లో పాల్గొన్న సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి కామ్రేడ్ పరమేశ్వర చారి , సిపిఎం అనపర్తి పట్టణ కమిటీ సభ్యులు డి. కురుమయ్య, జి .బాలస్వామి ,ఏ .రమేష్, కృష్ణ, గంధం మదర్, గంధం గట్టయ్య, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను కలిసిన చాట్రాతి ప్రసాద్



**జీలుగుమిల్లి/నవంబర్ 10(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన క్షత్రియ వన సమారాధనకు శ్రీనివాస్ వర్మ విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక నేత ఎం ఎస్ ఆర్ ఇంటివద్ద చాట్రాతి కలిశారు. ఈ సందర్భంగా చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ పలు ప్రజా సమస్యలను, రైతాంగ సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఇందుకు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సానుకూలంగా స్పందించారని చాట్రాతి తెలిపారు. ఈయన వెంట బిజెపి నాయకులు పైడిమర్ల కోటిరెడ్డి ఉన్నారు.

# ఇంటింటా కుటుంబ సర్వేలో ఎంపీడీవో




హసన్ పర్తి మండలం **/నవంబర్ 10(జనం రిపోర్టర్):** హసన్ పర్తి మండలలో ని సిద్దాపూర్ గ్రామపంచాయతీ లోఆదివారం రోజు సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే లో భాగంగాహసన్ పర్తి ఎంపీడీవో ఈ బి నెంబర్ 0059 పర్యవేక్షించారు.పర్యవేక్షణలో భాగంగా ఒక ఇంటిలో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని స్టీకర్లు వేయాలని ఎనిమినేటర్లకు సూచించారు. సర్వేయర్లు మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ భూమి ఉన్నట్లయితే పట్టా పాస్ బుక్ ఇతరాత్రఅన్ని పేపర్లు కుటుంబ సభ్యుల దగ్గర ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే ప్రవీణ్ కుమార్ తో పాటు సర్వేయర్లు ,ఎనిమినేటర్లు సూపర్వైజర్లు ,పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# చిన్నారి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత.



పొన్నూరు నవంబర్ 10. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం ముబారక్ నగర్ కు చెందిన పఠాన్ ఆయుబ్ ఖాన్ కుమార్తె షరీనా బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతుంది. ఆదివారం 21వ వార్డు ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రూ.33 వేల తో పాటు ఏపీజే అబ్దుల్ కలాం షాదీ ఖానా నిధుల నుండి రూ. 5 వేలు మొత్తం రూ 38 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం చేసిన దాతలకు ఆయుబ్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# శనివారం రాత్రి కనిగిరిలో ముమ్మర తనిఖీలు చేపట్టిన పోలీసులు

## వాహనాలు, లాడ్జీలలో తనిఖీలు చేపట్టిన ఎస్ఐ

## లాడ్జిలలో ఎవరికి పడితే వారికి రూములు ఇవ్వొద్దు



(కనిగిరి నవంబర్ 10 జనంరిపోర్టర్ ): శనివారం అర్ధరాత్రి సమయంలో కనిగిరి పట్టణంలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. రాత్రిపూట తిరిగే పలు వాహనాలను హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు బృందం చెక్ చేశారు. వాహనాల కాగితాలను, డ్రైవింగ్ లైసెన్స్ లను క్షుణంగా పరిశీలించారు.డ్రైవర్ తోపాటు అందులో ప్రయాణించే వారి పూర్తి వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం పలు లాడ్జిలలో తనిఖీలు చేపట్టారు. రూములలో ఉండే వారి పూర్తి వివరాలు శేఖరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ లాడ్జి నిర్వాహకులతో మాట్లాడుతూ రూముకోసం వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకొని ఆధార్ కార్డులు తీసుకున్న తరువాతే రూములు ఇవ్వాలని సూచించారు.అలాగే ఎవరైన అనుమానస్పద వ్యక్తులు వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ తనిఖీలలో ఎస్ఐ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## రామగుండం ఎన్టీపీసీ 40 సంవత్సరాల వేడుకలో భాగంగా,వాక్‌థాన్‌ను నిర్వహించిన ఉద్యోగులు...




రామగుండం/**నవంబర్ 10(జనం రిపోర్టర్):** రామగుండం ఎన్టీపీసీ 40 సంవత్సరాల వేడుకలో భాగంగా,ఆదివారం ఉదయం రామగుండంలో మహాత్మా గాంధీ స్టేడియం నుండి రింగ్ రోడ్, హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ బంగ్లా, స్పందన క్లబ్, షాపింగ్ సెంటర్ హాస్పిటల్ మీదుగా వాక్‌థాన్‌ను పూర్తి చేసారు. వివిధ



ఆరోగ్య చర్చలతో నడక సాగించారు. ఈ వాక్‌లో 500 మంది ఉద్యోగులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.రామగుండం జనరల్ మేనేజర్ అలోక్ కుమార్ త్రిపాఠి, తెలంగాణ జనరల్ మేనేజర్ సంజీబ్ సాహా, జనరల్ మేనేజర్ ఎఫ్ఎం ఎ అర్ దాస్, జనరల్ మేనేజర్ మెయింటెనెన్స్ సంపత్ కుమార్, జనరల్ మేనేజర్ ఆపరేషన్ కె సి సింఘా రాయ్, జనరల్ మేనేజర్ కమిషన్ సంతోష్ కుమార్ తివారీ, శ్రీమతి జ్యోత్సనా త్రిపాఠి వైస్ ప్రెసిడెంట్ దీప్తి మహిళా సమితి. ఇతర సీనియర్ సభ్యులు, అధికారులు, యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు తమ ఉనికిని ఈ సందర్భంగా అలంకరించారు. స్పోర్ట్స్ కౌన్సిల్, స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## రైల్వే ఉద్యోగాలలో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి. ఎండి కుతుబ్




అమరచింత వనపర్తి జిల్లా /**నవంబర్ 10(జనం రిపోర్టర్):** రైల్వే ఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వం చాలా ఏండ్ల నుంచి తెలుగు రాష్ట్రాల యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని, రైల్వే ఉద్యోగాలలో తెలంగాణకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జిల్లా కార్యదర్శి యం.డి.కుతూబ్ అన్నారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) అమరచింత మున్సిపల్ పరిధిలోని రెండో మూడో వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యం.డి.కుతూబ్ మాట్లాడుతూ:- దేశంలో అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉద్యోగాల భర్తీకే 13 ప్రాంతీయ భాషల్లో రాత పరీక్షలు నిర్వహిస్తుంటే.. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్ఆర్బీ) ల ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలకు మాత్రం కేవలం ఇంగ్లిష్, హిందీ భాషల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీంతో ఆ ఉద్యోగాలన్నీ ఉత్తరాదివారికే లభిస్తున్నాయని ఆరోపించారు. రైల్వే ఉద్యోగాల్లో స్థిరపడాలన్న తెలుగు యువత ఆశలు నెరవేరడం లేదని వాపోయారు. దీనిపై ఎన్ని విజ్ఞప్తులు చేసినా కేంద్ర ప్రభుత్వంగానీ, రైల్వే శాఖ మంత్రి గానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్ల పరిధి లోని ఆర్ఆర్బీ ల ఆధ్వర్యంలో 5,696 అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. డిప్లొమా, ఇంజినీరింగ్ లాంటి టెక్నికల్ విద్యలు నేర్చుకున్న నిరుద్యోగ యువతను ఈ పోస్టుల్లో భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్లో పేర్కొన్నారన్నారు. వీటిలో దాదాపు 750 పోస్టులు సికింద్రాబాద్ ఆర్ఆర్బీ పరిధిలో భర్తీ చేయనున్నారన్నారు. మెరిట్ తో పాటు కంప్యూటర్ బేస్డ్ టెస్టులు, ఇంటర్వ్యూల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నప్పటికీ అసలైన రాత పరీక్షలను మాత్రం హిందీ, ఇంగ్లిష్ లోనే నిర్వహిస్తున్నారన్నారు. అంటే హిందీ, ఇంగ్లిష్ భాషలు నేర్చుకున్న వారికే ఆర్ఆర్బీ ప్రాధాన్యమిస్తున్నదని విమర్శించారు. దేశంలోని ఎన్నో మాతృ భాషలు ఉన్నప్పటికీ తప్పనిసరిగా హిందీ, ఇంగ్లిష్ భాషలను నేర్చుకోవాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నదని, తద్వారా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, ఏపీ యువతకు రైల్వే ఉద్యోగాలు ఎన్నటికీ లభించవని కేంద్ర ప్రభుత్వం చెప్పకనే చెప్తున్నదని వారు విమర్శించారు. త్వరలో జరగనున్న అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన రాత పరీక్షలను తెలుగులో రాసేందుకు అనుమతించాలని వారు కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్ ఆర్ బీ బోర్డ్ ను డిమాండ్ చేశారు. డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. అయినా రైల్వే బోర్డు ఈ సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అదే విధంగా ఈ అంశంపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు వెంటనే స్పందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ కార్యకర్తలు రవి,రాము, ఉదయ్, కిరణ్ ,మైబూ, చంద్రయుడు,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో

### రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం




నందలూరు, నవంబర్ 10, జనం రిపోర్టర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ తోనే ఉందని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసు బ్రమణ్యం అన్నారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ లోని ఎన్.టి.ఆర్ నగర్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరైన సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో ఒక లక్ష సభ్యత్వాలు చేసి నూతన శకానికి నాంది పలకాలని, అందులో నందలూరు మండలం ముందు వరుసలో ఉండాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన, భవిష్యత్తు అందించే పార్టీ టిడిపి మాత్రమే అని అన్నారు. రాజకీయాన్ని ఆదాయపనరులుగా చూసుకునే వాళ్ళు మనకొద్దని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధికి మారు పేరని కొనియాడారు. ముందుగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన బాలసుబ్రమణ్యం కు స్థానిక నాయకులు కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ, డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికి, పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, జిల్లా లీగల్ సెల్ నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ లు కడవకూటి సాయిబాబా, పల్లె సుబ్రహ్మణ్యం, గీతాంజలి విద్యాసంస్థల అధినేత వెంకటరమణ,గంటా వాసుదేవయ్య, బొబ్బిలి రాయుడు, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం, మోడపోతుల రాము, షామియానా సుబ్బ నరసయ్య, ఉప్పు శెట్టి రెడ్డయ్య, చక్రాల సాయినాథ్, మాభాష, తాటి సుబ్బరాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 8 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు ప్రారంభించిన మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు



బుట్టాయిగూడెం/**నవంబర్ 10(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం అంతర్వేది గూడెం పంచాయతీ పరిధిలోని ఇనుమూరు గ్రామంలో సుమారు 8 లక్షల రూపాయల వ్యయం కలిగిన సిసి రోడ్డును మండల అధ్యక్షుడు మెట్టా బుచ్చిరాజు ప్రారంభించడం జరిగింది ఇటువంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చెయ్యాలని కూటమి ప్రభుత్వాన్ని గ్రామస్థులు అభినందించడం జరిగింది

## మంత్రి శ్రీధర్ బాబు రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో సీట్ల పంపిణీ...



రామగుండం/**నవంబర్ 10(జనం రిపోర్టర్):** రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో సీట్ల పంపిణీ, టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, రవికుమార్ హాజరై శ్రీధర్ బాబు రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. శ్రీధర్ బాబు 1999 నవంబర్ 10 నుండి 2024 వరకు ఎమ్మెల్యేగా, విప్పుగా, మంత్రిగా నియోజక వర్గంలో ఐదు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచి తిరుగులేని శక్తిగా ఈరోజు తెలంగాణ ఐటీ మంత్రిగా తన సేవలను కొనసాగిస్తూ, మంథని నియోజకవర్గానికే కాకుండా రాష్ట్రానికి సేవలు అందిస్తున్నారు, వారికి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కార్పోరేటర్ ముస్తఫా, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, దూళికట్ట సతీష్,దాసరి విజయ్, పజిల్, రాజిరెడ్డి, దశరథం, గుమ్మడి రవి, ఆడేపు రవి,అల్లి శంకర్, గడ్డం శేఖర్, కారం వినయ్, మధుకర్ రెడ్డి, కనుకుంట్ల అశోక్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాత కిష్టం పల్లి నుండి మిట్ట నందిమల్ల వరకు

## రోడ్డు మరమ్మతులు చేపట్టిన రైతులు



అమరచింత వనపర్తి జిల్లా /**నవంబర్ 10(జనం రిపోర్టర్):** అమరచింత మండలంలోని పాత కిష్టం పల్లి గ్రామం నుండి మిట్ట నంది మల్ల గ్రామం వరకు గతుకులమయమైన రోడ్డును మిట్ట నందిమల్ల ఈర్లదిన్నె పాతకిష్టం పల్లి రైతులు ఆదివారం సొంతంగా జెసిబి తో గుంతలను పూడ్చే పని చేపట్టారు. ఈ సందర్భంగా పాత కిష్టం పల్లి రైతులు మల్లారెడ్డి మాట్లాడుతూ మూడు గ్రామాల రైతులు వరి ధాన్యం చెరుకు తో పాటు ఇతర పంటలను తరలించేందుకు ఈ రోడ్డుపై నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు పట్టించుకోలేదని ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రోడ్డును పట్టించుకోవడంలేదని వాపోయారు. ఎంతకూ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తామే సొంత ఖర్చులతో ఈ గోతులను పూడుస్తున్నామని మల్లారెడ్డి అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, స్పందించి అధికారులు ఈ రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేశారు.

## 250 మంది సాయిబాబా భక్తులకు బోజనాలు ఏర్పాటు చేసిన మండలం అధ్యక్షులు మునిసెట్టి నాగు



కుకునూరు/**నవంబర్ 10(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కంద్రిక గూడెం గ్రామానికి చెందిన సుమారు 250 మంది సాయిబాబా భక్తులకు కుక్కునూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ములిసేట్టి. నాగేశ్వరరావు (నాగు) ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. అలాగే గత మూడు సంవత్సరాల నుండి ఈ భక్తులు భద్రాచలం పాదయాత్రగా వెళుతుంటారు. వీళ్ళకి నాగు ఆధ్వర్యంలో భోజనాలు మరియు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, రమణ రాజు, బాలాజీ, రుద్రరాజు రమణ రాజు, ఓలేటి వెంకటేశ్వరరావు, మాచర్ల రమణయ్య, సుర్ల సూర్యం, రహీమ్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

రేపల్లె /**నవంబర్ 10(జనం రిపోర్టర్):** సోషల్ మీడియాలో అసబ్యకరముగా పోస్ట్ లు పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన రేపల్లె పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, %ఐ% శాఖా మంత్రి అయిన నారా లోకేష్ పై, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి ని కించపరుస్తూ, వారి కుటుంబ గౌరవము దిగజార్చే విధముగా %ఋఎవఎశీశీ% లో పోస్ట్ లు పెట్టి వర్గాల, కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తూ, సమాజములో ప్రజాశాంతికి బంగము కలిగించి, ప్రజలను ఉద్దేశించి రెచ్చగొట్టే విధముగా ఉద్దేశ పూర్వకముగా తప్పుడు ప్రకటనలు చేసిన %చీ% బాలాజి రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జున తెలిపినారు..రెండు రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మరియు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా నందు తప్పుడు పోస్టులు పెడుతున్నారు తిరుమల కృష్ణ ఏ జగన్ కృష్ణ అను అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు అలుమోలు దుర్గారెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి, రాంబట్లపాలెం గ్రామం చెరుకుపల్లి మండలం అను అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెరుకుపల్లి ఎస్ ఐ అయిన టీ అనీల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

### వలస కూలి ప్రాణం ఖరీదు ఆరు లక్షలు

## వలస కూలిని బైకుతో ఢీ కొట్టిన మైనర్లు?



అమరచింత వనపర్తి జిల్లా /**నవంబర్ 10(జనం రిపోర్టర్):** మైనర్లు బైకుపై వెళ్తూ వలస కూలిని బైకుతో ఢీ కొట్టి ప్రాణం తీసేయడంతో ఆ కుటుంబం రోడ్డున పడ్డది. ఈ ఘటన వనపర్తి జిల్లా అమరచింత మండలం మస్తి పురం గ్రామ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. చెరుకు కోతకు వలస వచ్చిన కూలీకి బైక్ ఢీకొట్టడంతో వలస కూలి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఎర్ర గొండు పాలెం నుండి కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీకి చెరుకుకోత కోసం కోత కార్మికులు వలస వచ్చారు. వీరిలో ఒక బ్యాచ్ మస్తీపురంలో చెరుకుకోతల కోసం పంపారు. శనివారం రైతు పొలంలో చెరుకును కోసిన కూలీలు వాటిని ట్రాక్టర్లోకి లోడ్ చేసి ట్రాక్టర్ పక్కనే నిల్చుని తాడు కడుతుండగా మస్తీ పురం గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్లు మోటార్ బైకు పై స్పీడ్ గా వెళ్తూ ఏసుదానంను బలంగా ఢీకొట్టారు. ఈ వ్యవహారంలో బైకు నడిపిన వ్యక్తులు మైనర్లు కావడంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆదివారం ఉదయం గ్రామంలో ప్రైవేట్ పంచాయతీ పెట్టి ఆరు లక్షల రూపాయలు చెల్లిస్తామని తీర్మానం చేశారు. అదేవిధంగా ఫ్యాక్టరీ ద్వారా చనిపోయిన వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని వాటి ద్వారా వచ్చే మూడు లక్షల రూపాయలను చెల్లిస్తామని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ ఏజిఎం పాండురంగారావు పంచాయతీ పెద్దలకు హామీ ఇచ్చారు. దీంతో పంచాయితీ పెద్దలు మృతుని భార్య చిట్టెమ్మ కుమారుడు రుబుజాన్లకు తక్షణసాయంగా లక్ష రూపాయలు అందించారు. ఇలా ప్రైవేటు పంచాయతీ పెట్టి ప్రాణానికి వెల కట్టించడంపై గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు.

## 26 నుండి, భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మగౌరవ సభలు....

### బొంకూరి మధు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం...

రామగుండం/**నవంబర్ 10(జనం రిపోర్టర్):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ, ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్, లో కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస,రాజేష్ లు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం శ్రమించి భారత రాజ్యాంగం రాయడం వల్లే ఈరోజు దేశంలోని సకల జనులకు దిక్సూచి అయిందన్నారు.బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26 నుండి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పరమపదించిన డిసెంబర్ 6 వరకు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పది రోజులపాటు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు వెల్లడించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టే పది రోజుల కార్యక్రమాలలో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తోపాటు కలిసివచ్చే దళిత సంఘాలు, బీసీ అణగారిన,వర్గాలు ఇతర కులాల వారితో కలిసి సమిష్టిగా భారత రాజ్యాంగం ఆమోదం, ఆత్మగౌరవ సభలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమాలు విజయవంతం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు. తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపల్లి సతీష్ ,రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఇరుగురాల, కిష్టయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ కన్వీనర్ బూడిద మహేందర్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరం రామస్వామి, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బోట్ల స్వామి, జిల్లా కో కన్వీనర్లు ఆకునూరి బాలంకుస్, జనగామ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్, పాలకుర్తి మండల అధ్యక్షులు, ముల్కల అశోక్,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ,వన్ ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య, బిఎస్ఎన్ఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఏకు శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంతర్గాం మండల సీనియర్ నాయకులు ఉప్పులేటి పవన్ కుమార్, జనగామ గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ రాజలింగు, శివాజీ నగర్ శాఖ అధ్యక్షులు పేరుకు రవి, వివిధ సంఘాల నాయకులు, కాశి పాక రాజమౌళి, ఈదునూరి రాజేశ్వర్, కాసిపేట పోచయ్య, జె లింగస్వామి, శనిగరపు శ్రీనివాస్, మడి పెద్ది రమేష్ నడిపల్లి నర్సింగరావు,, ఆర్నకొండ రమేష్, బాడిషా రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సిడ్ స్పోర్ట్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో వికారాబాద్ దన్నారంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి. చిగుళ్లపల్లి. మంజులరమేష్ మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ.అర్థ.సుధాకర్ రెడ్డి ముఖ్య అతిధులుగా ఈ కార్యక్రమనికి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు..!"




వికారాబాద్ జిల్లా ప్రతినిధి /**నవంబర్ 10(జనం రిపోర్టర్):** అక్టోబర్ 2న ప్రారంభమైన ప్లాటినం కప్, గోల్డ్ కప్, సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్లో 16 టీమ్ లు పాల్గొన్నాయని, ఈరోజు ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు శ్రీధర్ వెల్లడించారు. ప్లాటినం కప్ విజేతలుగా నిలిచిన కేసారం కింగ్స్ టీమ్ చైర్ పర్సన్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకోగా, చేవెళ్ల ఇబ్రహీంపల్లి టీమ్ రన్నర్స్ గా నిలిచింది. గోల్డ్ కప్ నుండి వికారాబాద్ గోపాల్ 11 టీమ్ విజేతలుగా, రన్నర్ గా అన్ లిమిటెడ్ స్పోర్ట్స్ సంగారెడ్డి టీమ్ నిలిచింది. అలాగే సిల్వర్ కప్ విజేతలుగా మహావీర్ హాస్పిటల్ టీమ్ విజయం సాధించగా, ఎస్ ఏ పి క్లబ్ టీమ్ రన్నర్ గా నిలిచింది. ఫైనల్ లో గెలిచిన అన్ని




టీమ్ లను చైర్ పర్సన్ మంజుల రమేష్ మరియు అర్థ. సుధాకర్ రెడ్డిఅభినందించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ హాఫీజ్, టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీధర్, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు కు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" సేవారత్న "పురస్కారం ఘన సన్మానం...




రామగుండం/**నవంబర్ 10(జనం రిపోర్టర్):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదావరి వాణి,దినపత్రిక ఎడిటర్ బొంకూరి మధును కరీంనగర్, సుడా, శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ, చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ లు, శాలువాతో ఘనంగా సన్మానించారు.జనసేన పత్రిక వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి, ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో,సత్కరించారు. దళిత బహుజన అణ గారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎన లేని, కృషి చేస్తున్న బొంకూరి మధుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" సేవా రత్న" పురస్కారం అందచేసి శాలువాతో సన్మానించి పురస్కారం సర్టిఫికెట్ అందజేశారు.ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అభయ హస్తం కాలనీలో దుప్పట్లు, స్వెటర్ల పంపిణీ.



నిజామాబాద్ జిల్లా /**నవంబర్ 10(జనం రిపోర్టర్):** నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు ఇండోరోస్ నర్సరీ ప్రొప్రైటర్ సయీద్ గారి సహకారంతో 50 కుటుంబాలకు, దుప్పట్లు, షటర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ధనం అనేకమంది దగ్గర ఉంటుంది కానీ దానం చేసే గుణం కొద్దిమందిలో మాత్రమే ఉంటుంది అందుకు అతిథుడు ఇండో రోజ్ నర్సరీ ప్రొప్రైటర్ సయీద్ అని అన్నారు, చలికాలం చలి తీవ్రత దృష్ట్యా శివారు ప్రాంతాల్లోని ప్రజలకు దుప్పట్లు, చిన్నపిల్లలకు స్వెటర్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు, గతంలో కూడా కాలనీ ప్రజల దాహార్తి తీర్చడం కోసం సొంత ఖర్చులతో బోర్ వేయించడం జరిగిందని ఉన్నారు, ఈయనకు ప్రజల అండ దండలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో అభయ హస్తం కాలనీ అధ్యక్షులు దేరంగుల కృష్ణ, మునావర్, లక్ష్మణ్, అఖిల్,ఆకాష్, సునీత,కావేరి, సాయవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# 'అక్టోబరు' విషాదం.. యుద్ధంలో రష్యా సైన్యానికి తీవ్ర ప్రాణనష్టం!



ఇంటర్నెట్ డెస్క్: ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలుపెట్టి రెండున్నరేళ్లు దాటింది. ఇప్పటికీ ఇరుదేశాలు పరస్పర దాడులతో విరుచుకుపడుతున్నాయి. రెండువైపులా పెద్దఎత్తున మరణాలు సంభవిస్తున్నాయి. అయితే, యుద్ధం మొదలైనప్పటినుంచి చూస్తే ఈ ఏడాది అక్టోబరులో పుతిన్ సేనలు అత్యధిక ప్రాణనష్టం చవిచూశాయట. బ్రిటన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అడ్మిరల్ సర్ టోని రాడాకిన్ ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. "యుద్ధక్షేత్రంలో మాస్కో భారీ సంఖ్యలో సైన్యాన్ని కోల్పోతోంది. గత నెలలో మృతి చెందిన, గాయాలపాలైన వారి సంఖ్య రోజుకు దాదాపు 1500గా ఉంది. మొత్తంగా ఇప్పటివరకు ఏడు లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. పుతిన్ ఆశయం కోసం అక్కడి ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. ఆ దేశం తన ప్రభుత్వ వ్యయంలో 40 శాతానికిపైగా రక్షణ, భద్రతల కోసమే ఖర్చు చేస్తోంది" అని సర్ టోనీ తెలిపారు. అయితే, రష్యా వ్యూహాత్మక, ప్రాదేశిక ప్రయోజనాలు సాధిస్తోందని.. అది ఉక్రెయిన్‌పై ఒత్తిడి తెస్తోందన్నారు. ఏదేమైనా.. పాశ్చాత్య మిత్రదేశాలు జెలెన్‌స్కీకి అండగా నిలబడతాయనే విషయాన్ని పుతిన్ గ్రహించాలన్నారు. అయితే, మృతుల సంఖ్యపై రష్యా ఎటువంటి సమాచారాన్ని వెల్లడించలేదు. ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. డ్రోన్లతోనూ పుతిన్ బలగాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురు దాడులు చేపట్టింది. మాస్కోను లక్ష్యంగా చేసుకొని కీవ్ 17 డ్రోన్లను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు తెలిపారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందన్నారు.

## నామినేటెడ్ పదవులు పొందిన వారికి చంద్రబాబు శుభాకాంక్షలు



అమరావతి: నామినేటెడ్ పదవులు పొందిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని స్పష్టం చేశారు. పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. 30 వేల దరఖాస్తులు పరిశీలించి, 'తగిన వ్యక్తికి తగిన గౌరవం' విధానంతో అవకాశం కల్పించామన్నారు. వేధింపులకు గురైన వారికి, మహిళలు, యువతకు, సమర్థత చాటిన బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు దక్కాయని తెలిపారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. నామినేటెడ్ పదవులు పొందిన వారికి సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 చైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. రెండో లిస్టులో ఏకంగా 62 మందిని చైర్మన్‌లుగా, సలహాదారులుగా నియమించింది. సుదీర్ఘ కసరత్తు తరువాత పదవుల కోసం వచ్చిన 30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి.. నేతలను వివిధ పోస్టులకు ఎంపిక చేశారు. వీటిలో 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా, క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయి. పదవులు పొందిన అందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## కులగణన అందుకే.. ప్రజలకు అనుమానాలున్నాయన్న కేటీఆర్



వరంగల్: కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది అయిందని.. ఇప్పుడు కుల గణన పేరుతో మరో మోసానికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హనుమకొండలో నిర్వహించిన బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. చేతి గుర్తుకు ఓటేసిన పాపానికి చేతివృత్తిదారుల గొంతుకోశారని విమర్శించారు. వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ధ్వజమెత్తారు. కొత్త పథకాలు దేవుడెరుగు. ఉన్న పథకాలకే పాతరేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే రైతుబంధు, దళితబంధు పథకాలు ఆగిపోయాయని కేటీఆర్ అన్నారు. బీసీల ఓట్ల కోసం కులగణన అనే కొత్త నాటకం మొదలుపెట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కులగణనలో 175 ప్రశ్నలు అడుగుతున్నారని కేటీఆర్ తెలిపారు. బ్యాంకుల్లో డబ్బు ఎంత ఉంది? ఇంట్లో ఏసీ ఉందా? ఫ్రిజ్ ఉందా? అని అడుగుతున్నారని పేర్కొన్నారు. దీనిపై కులగణన కోసం వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. బీసీల ఓట్ల కోసం అధికారులను బలిపశువులను చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు కేటీఆర్. బీసీలకు 42 శాతం హామీలు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీలకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదని విమర్శించారు. కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఉండాలని గతంలో కేసీఆర్ కోరారని గుర్తు చేశారు కేటీఆర్. కాంగ్రెస్ నేతల చిత్తశుద్ధిని ప్రజలు అనుమానిస్తున్నారని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే తెలంగాణలో కులగణన సర్వే చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కులగణన అంటున్నారు కానీ.. బీసీల రిజర్వేషన్ గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. బీసీ యువతకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు చెప్పారని తెలిపారు. ఒక్క బీసీ బిడ్డకు అయినా రూ.10 లక్షల వడ్డీ లేని రుణం ఇచ్చారా అని ప్రశ్నించారు.

## రైతులకు భరోసా ఇచ్చామని చెప్పగలరా..



**హైదరాబాద్,** : రేవంత్ రెడ్డి రుణమాఫీ బోగస్, రైతుబంధు బోగస్, వరికి బోనస్ బోగస్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీపై మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మహారాష్ట్రకు వెళ్లి అన్ని అబద్ధాలే ప్రచారం చేస్తున్నాడని.. మొదటి సంతకం ఏకకాలంలో రుణమాఫీ అన్నారని చెప్పారు. డిసెంబర్ 9 2023 రుణమాఫీ చేస్తామని మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. 42 లక్షల మందికి రూ.31 వేల కోట్ల చేస్తామని.. రూ.17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. రుణమాఫీ చేశామని ట్విట్టర్‌లో ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. 40 లక్షలు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో పెట్టి మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. రుణమాఫీ 7 నెలలు ఆలస్యం చేసి రైతులపై వడ్డీల భారం మోపింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. బ్యాంకులు ముక్కుపిండి రైతుల నుంచి వడ్డీలు వసూలు చేశాయని.. ప్రభుత్వం ఆలస్యం చేయటంతో రైతులపై వడ్డీ భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నేటి బాలలే రేపటి మేధావులు!




నేటి బాలలే రేపటి పౌరులంటే అందరూ ఒప్పుకుంటారు. కానీ, నేటి బాలలే రేపటి మేధావులంటే అనుమానంగా చూస్తారు. పిల్లలందరూ జీనియస్‌లు ఎలా కాగలరు? అని ప్రశ్నిస్తారు. నాకో పదిమంది పిల్లలను ఇవ్వండి. వారు పెరిగి పెద్దయ్యాక ఏం కావాలనుకుంటే అదయ్యేలా పెంచగలనని అప్పుడెప్పుడో చెప్పాడు ప్రముఖ బిహేవియరల్ సైకాలజిస్ట్ జేబీ వాట్సన్.

### ఇదిగో వీరికి సాధ్యమైంది..

తల్లిదండ్రులు తలచుకుంటే, సరైన వాతావరణాన్ని సృష్టిస్తే ప్రతి బిడ్డా తానెంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి చేరతాడనడానికి అనేక ఉదాహరణలున్నాయి. 1898లో పుట్టిన విలియమ్ జేమ్స్ సిడిస్ అనే బాలుణ్ని బాలమేధావిగా మార్చారు. రిచర్డ్స్ విలియమ్స్ అనే తండ్రి తన బిడ్డలిద్దరినీ ప్రపంచ ప్రఖ్యాత టెన్నిస్ క్రీడాకారిణులు విలియమ్స్ సిస్టర్స్‌గా తీర్చిదిద్దాడు. లాజ్లో పోల్గార్ అనే టీచర్ తన ముగ్గురు బిడ్డలనూ చెస్ గ్రాండ్ మాస్టర్స్ పోల్గార్ సిస్టర్స్‌గా తీర్చిదిద్దాడు. పట్నాకు చెందిన నారాయణ్ తులసి అనే ప్రభుత్వ ఉద్యోగి తన కుమారుడు తథాగత్ అవతార్ తులసిని బాల మేధావిగా తీర్చిదిద్దాడు. తాజాగా కేరళకు చెందిన ఆవిర్భావ్ అనే ఏడేళ్ల బాలుడు సూపర్ స్టార్ సింగర్-3 విజేతగా నిలిచాడు. రెండేళ్ల వయసు నుంచే అతని చుట్టూ సంగీత ప్రపంచాన్ని సృష్టించడంతో అది సాధ్యమైంది.

### గట్టిగా అనుకుంటే అవుతుంది..

మీరు తలచుకుంటే మీ బిడ్డనూ మేధావిగా పెంచవచ్చు. అందుకు చేయాల్సిందల్లా వారి మనసులోని అనేకానేక మ్యాట్రిక్స్‌లను బలోపేతం చేయడమే. కాగ్నిటివ్ మ్యాట్రిక్స్: పిల్లల మేధో వికాసానికి పునాది. సమాచారాన్ని ప్రాసెస్ చేయడంలో, ప్రతికూలతలను అధిగమించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. 'ఎందుకు', 'ఎలా' వంటి ప్రశ్నలతో సంభాషణలను ప్రోత్సహించడం ద్వారా ఇన్వెంటివ్ మైండ్‌సెట్‌ని ప్రోత్సహించాలి. ఎమోషనల్ మ్యాట్రిక్స్: పిల్లలకు తెలివితేటలు ఎంత ముఖ్యమో భావోద్వేగాలు కూడా అంతే ముఖ్యం. భావోద్వేగాలను గుర్తించడం, అర్థం చేసుకోవడం, నియంత్రించడం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. ఇది వారిలో ధైర్యాన్ని, ఇతరులను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది. హెరిడిటరీ మ్యాట్రిక్స్: కుటుంబ వాతావరణం, సామాజిక పరిస్థితులు జన్యు వ్యక్తీకరణను ప్రభావితం చేయగలవని ఎపిజెనెటిక్స్ పరిశోధనలు చెబుతున్నాయి. ఇంట్లో సానుకూల, ప్రేరణాత్మక వాతావరణాన్ని సృష్టించడం ద్వారా జీన్స్ మ్యాట్రిక్స్‌ను అభివృద్ధి చేయవచ్చు.

లాంగ్వేజ్ మ్యాట్రిక్స్: పిల్లలు ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, మనసులోని భావాలను అందరికీ అర్థమయ్యేలా చెప్పడానికి భాష అవసరం. పిల్లలతో కలిసి కథలు చదవడం, చెప్పడం, చర్చించడం ద్వారా దీన్ని సుసంపన్నం చేయవచ్చు. బిహేవియర్ మ్యాట్రిక్స్: పిల్లల దీర్ఘకాల విజయంలో అలవాట్లు, సంకల్పం ప్రధానపాత్ర పోషిస్తాయి. ఆరోగ్యకరమైన రొటీన్లను సృష్టించడానికి పిల్లలకు సహాయం చేయడం ద్వారా దీన్ని బలోపేతం చేయవచ్చు.

సోషల్ మ్యాట్రిక్స్: మనిషి సంఘజీవి. పిల్లల వ్యక్తిత్వ వికాసంలో కుటుంబం, స్నేహితులు, పరిసరాల ప్రభావం ఉంటుంది. గౌరవం, దయ, సానుభూతి వంటి లక్షణాలను పిల్లలకు నేర్పడంలో ఆదర్శంగా ఉండాలి.

మోరల్ మ్యాట్రిక్స్: పిల్లలు ఎదుగుతున్న కొద్దీ నైతిక భావనలు అభివృద్ధి చెందుతాయి. ఇవి వారి ప్రవర్తనను, నిజాయితీని, జీవితం పట్ల వారి ఉద్దేశాన్ని ప్రభావితం చేస్తాయి. న్యాయం, దయ, బాధ్యత గురించి పిల్లలతో చర్చించడం ద్వారా వారిలో బలమైన నైతిక చైతన్యాన్ని పెంపొందించవచ్చు. స్కూల్లో చేర్పించడంతో తల్లిదండ్రుల పాత్ర పూర్తికాదని గుర్తించాలి. వారి మనసులోని అనేకానేక మ్యాట్రిక్స్‌లను అభివృద్ధి చేయడం బాధ్యతగా తీసుకోవాలి. అప్పుడే బిడ్డ సంపూర్ణ సామర్థ్యంతో ఎదుగుతాడు. అతనిలోని జీనియస్ మ్యాట్రిక్స్ ఆవిష్కృతమవుతుంది. ఆ దిశగా ఈరోజే అడుగులు వేయండి. అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు.

### ప్రతి బిడ్డా మేధావే..

పుట్టిన ప్రతి బిడ్డా జీనియస్ కాగలిగిన సామర్థ్యంతోనే పుడుతుంది. కానీ, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పరిసరాలు, పాఠశాల, ఉపాధ్యాయులు, సమాజం ఆ బిడ్డ చుట్టూ కనిపించని పరిమితులను ఏర్పరుస్తారు. కనిపించని ఆ వలలో చిక్కుకున్నవారు అదే నిజమని నమ్మి, ఆ పరిమితుల్లోనే పనిచేసి, పరిమితమైన విజయాలతో సంతృప్తి చెందుతుంటారు. కొద్దిమంది మాత్రమే తమ చుట్టూ ఉన్న పరిమితులను అధిగమించి, తమలోని ప్రతిభను పూర్తిగా చాటడం ద్వారా జీవితాల్లో, సమాజంలో శాశ్వతమైన మార్పు తీసుకువస్తారు. అలాంటి వ్యక్తులనే జీనియస్ అంటారు.

# ట్రంప్ మార్కు కనిపించేనా!

## ఉక్రెయిన్, పశ్చిమాసియాపై ఏం చేస్తారు? '2.0'విదేశీ విధానంపై సర్వత్రా ఉత్కంఠ



దూకుడుకు, ఆశ్చర్యకర నిర్ణయాలకు పెట్టింది పేరైన రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష పీఠమెక్కనున్నారు. ఈ పరిణామం అమెరికా మిత్ర దేశాల్లో భయాందోళనలకు, శత్రు రాజ్యాల్లో హర్షాతిరేకాలకు కారణమవుతోంది. అన్ని విషయాల్లోనూ 'అమెరికా ఫస్ట్'అన్నదే మూల సిద్ధాంతంగా సాగుతానని తేల్చి చెప్పిన ఆయన అదే ప్రాతిపదికన విదేశాంగ విధానాన్ని పునర్నిర్మిస్తారా? అదే జరిగితే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం. గాజాపై ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభంపై ఎలాంటి ప్రభావం ఉంటుందనేది ఆసక్తికరం.

### ఉక్రెయిన్ యుద్ధం నాటో పుట్టి ముంచేనా?

రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఒక్క రోజులో ముగించగలనని ఎన్నికల ప్రచారంలో ట్రంప్ పదేపదే చెప్పారు. అదెలా అని మీడియా పదేపదే ప్రశ్నిస్తే ఒక ఒప్పందాన్ని పరిశీలించాల్సి ఉందంటూ సరిపెట్టారు. ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరాను కొనసాగించాలని, రష్యాతో ఆ దేశం శాంతి చర్చలు జరిపేలా చూస్తూనే షరతులు విధించాలని ట్రంప్ మాజీ జాతీయ భద్రతాధిపతులు ఇటీవల సూచించారు. నాటోలో ఉక్రెయిన్ ప్రవేశాన్ని వీలైనంత ఆలస్యం చేయడం ద్వారా రష్యాను తృప్తి పరచాలని చెప్పుకొచ్చారు. కానీ ట్రంప్ మాత్రం యుద్ధానికి ముగింపు పలకడం, అమెరికా వనరుల వృథాను అరికట్టడమే తన ప్రాథమ్యమని స్పష్టంగా చెబుతున్నారు. ఆ లెక్కన రెండేళ్లకు పైగా ఉక్రెయిన్‌కు బైడెన్ సర్కారు అందిస్తూ వచ్చిన భారీ ఆర్థిక, ఆయుధ సాయాలకు భారీగా కోత పడవచ్చని భావిస్తున్నారు. అంతేగాక యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించేలా రష్యా, ఉక్రెయిన్ రెండింటిపైనా ట్రంప్ ఒత్తిడి పెంచడం ఖాయంగా కనిపిస్తోంది. స్వదేశంలో ఇమేజీ కోసం కనీసం తక్షణ కాల్పుల విరమణకైనా ఒప్పించేందుకు ఆయన శాయశక్తులా ప్రయత్నించవచ్చు. అందుకోసం అవసరమైతే ఉక్రెయిన్‌కు ఎప్పటికీ నాటో సభ్యత్వం ఇవ్వొద్దన్న రష్యా డిమాండ్‌కు ట్రంప్ అంగీకరించినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఇది నాటోలోని యూరప్ సభ్య దేశాలకు రుచించని పరిణామమే. కానీ నాటో కూటమి పట్ల ట్రంప్ తీవ్ర వ్యతిరేకత దృష్ట్యా వాటి అభ్యంతరాలను ఆయన పెద్దగా పట్టించుకోకపోవచ్చు. ఇది అంతిమంగా నాటో భవితవ్యంపైనే తీవ్ర ప్రభావం చూపవచ్చు. నాటో కూటమి రక్షణ వ్యయం తీరుతెన్నుల్లో భారీ మార్పులకు కూడా ట్రంప్ శ్రీకారం చుట్టవచ్చని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

### కొరుకుడు పడని పశ్చిమాసియా

గాజా యుద్ధం, ఇరాన్‌తో ఇజ్రాయెల్ ఘర్షణ, దానిపై హమాస్‌తో పాటు హెజ్‌బొల్లా దాడులతో అగ్నిగుండంగా మారిన పశ్చిమాసియాలో కూడా శాంతి స్థాపిస్తానని ట్రంప్ వాగ్దానం చేశారు. తాను అధికారంలో ఉంటే ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి జరిగేదే కాదని చెప్పుకున్నారు. ఇరాన్‌పై మరిన్ని ఆంక్షలు, ఆ దేశంతో అణు ఒప్పందం రద్దు వంటి చర్యలకు ఆయన దిగవచ్చంటున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ట్రంప్ సాన్నిహిత్యం అందరికీ తెలిసిందే. కానీ ఇరాన్‌పై ప్రతీకారం, హమాస్, హెజ్‌బొల్లా తదితర ఉగ్ర సంస్థల నిర్మూలన విషయంలో నెతన్యాహు మొండిగా ఉన్నారు. దీన్ని వ్యతిరేకించినందుకు రక్షణ మంత్రినే ఇంటికి పంపించారు. కనుక ట్రంప్ ప్రయత్నాలకు నెతన్యాహు ఏ మేరకు సహకరిస్తారన్నది సందేహమే. నిజానికి ట్రంప్ విధానాలే పశ్చిమాసియాలో అస్థిరతకు దారి తీశాయన్నది ఆయన విమర్శకుల వాదన. వాటివల్ల పాలస్తీనియన్లకు తీవ్ర అన్యాయం జరిగిందని వారంటారు. ఇజ్రాయెల్‌తో పాటు పలు అరబ్, ముస్లిం దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగు పరిచేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలు పాలస్తీనాను పూర్తిగా ఏకాకిని చేశాయి. ఇన్ని సంక్లిష్టతల నడుమ గాజా కల్లోలానికి ట్రంప్ చెప్పినట్టుగా తెర దించగలరా అన్నది వేచి చూడాల్సిన విషయమే.

### చైనా వ్యూహంలోనూ మార్పులు!

అమెరికా విదేశాంగ విధానంలో చైనా పట్ల వైఖరి అత్యంత వ్యూహాత్మకమైనది. ఇది ప్రపంచ భద్రత, వాణిజ్యంపైనే ప్రభావం చూపుతుంది. ట్రంప్ అధికారంలో ఉండగా చైనాను 'వ్యూహాత్మక పోటీదారు'గా పేర్కొన్నారు. పలు చైనా దిగుమతులపై సుంకాలు విధించారు. దాంతో చైనా కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధించింది. ఈ వివాదాన్ని తగ్గించే ప్రయత్నాలు జరుగుతుండగానే కోవిడ్ వచ్చి పడింది. దాన్ని 'చైనీస్ వైరస్'గా ట్రంప్ ముద్ర వేయడంతో ద్వైపాక్షిక సంబంధాలు దిగజారాయి. అనంతరం బైడెన్ సర్కారు కూడా చైనాపై ట్రంప్ సుంకాలను కొనసాగించింది. అమెరికాలో నిరుద్యోగం తదితరాలకు చైనా దిగుమతులను కూడా కారణంగా ట్రంప్ ప్రచారం పొడవునా ఆక్షేపించిన నేపథ్యంలో వాటిపై సుంకాలను మరింత పెంచవచ్చు. అలాగే చైనా కట్టడే లక్ష్యంగా సైనికంగా, వ్యూహాత్మకంగా అమెరికా అనుసరిస్తున్న ఆసియా విధానంలోనూ మార్పుచేర్పులకు ట్రంప్ తెర తీసే అవకాశముంది. చైనా కట్టడికి దాని పొరుగు దేశాలతో బలమైన భద్రతా భాగస్వామ్యాన్ని కొనసాగించాలన్న బైడెన్ ప్రభుత్వ విధానానికి ఆయన తెర దించినా ఆశ్చర్యం లేదు. అదే జరిగితే భారత్‌కు ఇబ్బందికర పరిణామమే. తైవాన్‌పై చైనా దాష్టీకాన్ని అడ్డుకునేందుకు సైనిక బలాన్ని ఉపయోగించాల్సిన అవసరం లేదని కూడా ట్రంప్ పదేపదే చెప్పారు. కనుక తైవాన్‌కు అమెరికా సైనిక సాయాన్ని కూడా నిలిపేయవచ్చు.

# అధికారపు అరాచకం




రౌడీలు, గుండాలు, దొంగలు, దోపిడీదారులు మొదలైన వారు అరాచకాలకు పాల్పడటం మనకేమీ ఆశ్చర్యం అనిపించదు. ఎందుకంటే వాళ్లలా చేస్తారు కాబట్టే రౌడీలు, గుండాలు అంటున్నాం, అసలైన ఆశ్చర్యం ఏమంటే, రాజ్యాంగం ప్రకారం ఎన్నికయిన ప్రజా ప్రభుత్వాలనబడే సర్కార్లే అరాచకానికి దిగితే, ఇంకా ఎవరిదగ్గర మొరపెట్టు కుంటారు ప్రజలు! అయితే చివరికి అత్యున్నత న్యాయస్థానం దగ్గర మొరపెట్టుకోక తప్పలేదు బాధితులకు. అహం కారంతో అనేక దుర్మార్గాలకు పాల్పడతారు నియంతలు. అలాంటి అహంకారం ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రదర్శిం చటమే నేటి విడ్డూరం! ప్రభుత్వాలు ప్రజలవైపు నుండి ఆలోచిస్తాయని సాధారణంగా మనం భావిస్తాము. రాజ్యాంగ హక్కులను, విలువలను పాటిస్తాయనీ అనుకుంటాం! కానీ అవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నాయి? ప్రభుత్వాలలో మతవివక్షతలు, కులవివక్షతలు, కార్పోరేట్లకు వంతపాడే వివక్షతలు పెరిగిపోయి, ఈ అరాచకానికి పాల్పడుతున్నాయి. అందుకు నిలువెత్తు ఉదాహరణే ఈ మధ్య సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికలు, తీర్పులు. గత కొంతకాలంగా ఉత్తరప్రదేశ్లో 'బుల్డోజర్‌రాజ్' పరిపాలన సాగుతోందన్న విషయం అందరికీ తెలుసు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని, ముఖ్యంగా ముస్లిం సమూహాన్ని, హక్కులకోసం పోరాడేవారిని టార్గెట్ చేసుకుని, వారి ఇండ్లను బుల్డోజర్లతో కూలగొట్టడం, అక్రమంగా నిర్మించారని ఆరోపించడం జరుగుతోంది. 2019లో ఉత్తరప్రదేశ్లోని మహారాజ్ గంజ్కు చెందిన మనోజ్ తిబ్రెవాల్ ఇంటిని కూడా ఇలానే కూలగొట్టింది ప్రభుత్వం. దానిపై అతను కోర్టుకు వెళ్లాడు. విచారించిన ధర్మాసనం సంచలనమైన వ్యాఖ్యలు చేసింది. 'ఉత్తరప్రదేశ్లో ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. రాత్రికి రాత్రే బుల్డోజర్లు పంపి అక్రమ నిర్మాణాల పేరుతో ఇల్లును కూల్చివేయడం తప్పు' అని స్పష్టం చేసింది. కేవలం 3.7 చదరపు మీటర్ల స్థలాన్ని ఆక్రమించారన్న కారణంతో ఇల్లును కూల్చివేసి నందుకు, బాధితునికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. రోడ్డు విస్తరణ సమయంలో ఎలా వ్యవహరించాలో అన్ని రాష్ట్రాలకూ మార్గదర్శకాలను జారీ చేసింది. యూపీలో ఇప్పటికి 123 ఆవాసాలను కూల్చివేశారని, నోటీసు లేకుండా కేవలం చాటింపు వేసి కూల్చడం అహంకారంతో చేసిన చర్య తప్ప చట్టబద్ధమైనది కాదని, ఇది పూర్తి అరాచకమని వ్యాఖ్యానించింది. ఇది ఇండ్లను కూల్చడం కాదు, రాజ్యాంగపు హక్కులను కూల్చడం. విలువల్ని కూల్చడం. ప్రజాస్వామిక సంప్రదాయాన్ని కూల్చడం. ఈ కూల్చడాల వెనుక మతం, కులం ఉండటం మరింత ఘోరమైన విషయం. పై విషయాలతో పాటుగా సుప్రీంకోర్టు మరో అంశంపైనా తీవ్రంగానే స్పందించింది. గోరక్షణ పేరుతో మూక హత్యలకు పాల్పడుతున్న దళాలపై ఆందోళన వ్యక్తం చేసింది. వీరి దాడులు పెరుగుతున్న రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయని నిలదీసింది. మోడీ అధికారంలోకి వచ్చాక, బీఫ్ తింటున్నారనే నెపంతో అక్లాక్ను చంపిన సంఘటన నుండి, వివిధ రాష్ట్రాలలో గోరక్షణ పేరుతో దాడులకు తెగబడటం, అరాచకం సృష్టించటం బాగా పెరిగిపోయింది. ఇది కూడా 75 ఏండ్లుగా పెంపొందించుకున్న లౌకిక విలువల్ని కూల్చడమే. ఆహారపు హక్కులను ధ్వంసం చేయటమే. ప్రభుత్వాలు ప్రజల హక్కులను, ప్రాణాలను కాపాడాల్సి ఉండగా, దానికి భిన్నంగా ప్రాణాలు తీసే పాత్రను పోషించడం, హక్కులను కాలరాయడం చాలా దారుణమైన విషయం. డబుల్ ఇంజన్ సర్కార్ల పేరుతో బుల్డోజర్‌రాజ్ కొనసాగటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. అప్పుడప్పుడైనా కోర్టులు ఇలా హెచ్చరించినపుడే ప్రభు త్వాల నిజస్వరూపాలు బయటపడుతున్నాయి. ఈ హెచ్చరికలను ప్రభుత్వాలు, నాయకులు పట్టించుకుం టాయా లేదా అనేది తేలాల్సి ఉంటుంది. మన తెలంగాణలో కూడా ఆక్రమణల పేరుతో ఇండ్లను కూల్చేటప్పుడు ముందుగా నోటీసులివ్వడం, నిబంధనలు పాటించడం చేయాలి. పేదవారికి ప్రత్యామ్నాయాన్నీ చూపించాలి. ఏదిఏమైనా అహంకారంతో అరాచకంగా వ్యవహరించే ప్రభుత్వాల తీరును ప్రధాన న్యాయస్థానం గుర్తించి నిలదీయడం, హెచ్చరించడం మంచి పరిణామం. ఈ విషయాలను ప్రజలు అవగాహన చేసుకుని, అలాంటి ప్రభుత్వాలను ప్రజాస్వామ్య విధానం ద్వారానే కూల్చడం సరైన ప్రతిచర్య అవుతుంది.

# దాడులు చేస్తున్నా.... దాగుడుమూతలే



## వెలుగులోకి వస్తున్న నాటు సారా తయారీ కేంద్రాలు

## గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నాటు సారా విక్రయాలు

## పర్యవేక్షణ లోపం.. పట్టించుకోని అధికారులు




**రేపల్లె నవంబర్ 10 జనం రిపోర్టర్ :** నాటు సారా, బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన కూటమి ప్రభుత్వ పెద్దలు హెచ్చరిస్తున్న, క్షేత్రస్థాయిలో అక్రమార్కులను అరికట్టటం అసాధ్యంగా మారుతుంది. నాటు సారా, అక్రమ మద్యం విక్రయాలపై ప్రోబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేస్తున్నా, దాగుడుమూతలే అన్న చందనంగా నాటు సారా తయారీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుగులోకి వస్తున్నాయి. నగరం సర్కిల్ పరిధిలో నిజాంపట్నం మండలం దిండి పంచాయితి అదవల, పరిశావారిపాలెం, కళ్ళిఫలం, కూచినపూడి, అడవులదీవి, నగరం మండలంలోని, నాగళ్ళవారిపాలెం, చినమట్లపూడి తదితర గ్రామాలు నాటుసారా తయారీకీ అడ్డాలుగా మారాయనే ఆరోపణలు ఉన్నాయి. రేపల్లె సర్కిల్ పరిధిలోని లంక గ్రామాలలో నాటు సారా తయారీ విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతునే ఉన్నాయి. గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలోని గ్రామాలలో ఏదో ఓచోట నాటుసారా తయారుకు ఉపయోగించే బెల్లం ఊటను అధికారులు ధ్వసం చేస్తునే ఉన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తుల ఆధ్వర్యంలోనే నాటు సారా తయారీ కేంద్రాలు నడుస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు నాటు సారా తయారీ దారులకు, అమ్మకాలు చేస్తున్న వారికి పరోక్షంగా కొందరు చోట నాయకులు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



### అధికారుల పర్యవేక్షణ లోపం :

అక్రమ మద్యం, నాటుసారా తయారీలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంత్రాంగం పై రాజకీయ నాయకుల ప్రభావం ఉండటంతో నామమాత్రపు దాడులు చేస్తూ తమ ఉనికిని చాటుకోవటం పరిపాటిగా మారింది. గ్రామ, పట్టణ కేంద్రలు, మండల కేంద్రాలలో నైట్ సేల్ అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ కోణం ఉందనే విమర్శలు ఉన్నాయి. దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనలతో కొందరు చోట నాయకులు రాజకీయ ముద్ర వేసుకొని బెల్టు షాపులకు తెరతీశారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన అంగడి సరుకుల మాదిరి నాటు సారా, చీప్ లిక్కర్ దొరుకుతున్నాయి. మద్యం షాపులు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పనిచేస్తుడటంతో ఈ మధ్య సమయంలో మద్యం సేవించే వారు బెల్టుషాపులను ఆశ్రయిస్తున్నారు. మండల కేంద్రంలో రెండు షాపులు, రూరల్ లో మూడు షాపులు ఉండటంతో దూరప్రాంత గ్రామాలలో చిన్న చిన్న బడ్డి కోట్లు పెట్టుకుని జీవించే వ్యాపారులు మద్యం తీసుకు వెళ్లి గ్రామాలలో రూ.30 నుండి రూ.50 వరకు ఎమ్మార్పీ రేటుకు అదనంగా అమ్ముకుంటున్నారు. మండలంలోని పెనుమూడి నుండి లంకేవానిదిబ్బ వరకు ఉన్న కృష్ణ కరకట్ట వెంబడి గ్రామాలలో గత వైసిపి ప్రభుత్వంలో గోవా, యానాం లకు చెందిన అక్రమ మద్యం దొరికేది. ప్రస్తుతం ప్రభుత్వం మారినప్పటికీ దిగువ ప్రాంతంలో ఉన్న కొందరు నాయకులు పార్టీలు మారడంతో అక్రమ వ్యాపారాలు ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నల్లూరుపాలెం, పోటుమేరక, తుమ్మల, మోళ్ళగుంట గ్రామాలలో చిన్న చిన్న కత్తెర పాకలు, హెూటళ్ళు, బడ్డి కొట్టులలో మద్యం సీసాలు విక్రయించే ఆచారం ఎప్పటినుంచో ఉంది. ఒక ప్రక్క ప్రభుత్వం బెల్టు షాపులను నిషేధించినట్లు చెప్తున్న క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా ఉంది. నియోజకవర్గ ముఖ్య నేత ప్రభుత్వ వరుస కార్యక్రమాలతో బిజీగా గడపటంతో పర్యవేక్షణ కొరవడి అక్రమ మద్యం వ్యాపారం జోరుగా సాగుతుందనే విమర్శలు ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. నిత్యావసర సరుకులు మాదిరి చీఫ్ లిక్కర్ అందుబాటులో ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో మందు బాబులు రెచ్చిపోతూ ప్రధాన రహదారుల వెంబడి, ఖాళీ ప్రదేశాలలోనూ, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలలోనూ మద్యం సేవిస్తూ సేద తీరుతున్నారు.గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు వ్యవస్థలు ఉన్నా అక్రమ మద్యంపై ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు. వ్యవసాయ కూలీలు, రోజువారి పనులు చేసుకునేవారు మద్యం కొనలేని కూలీ, నాలీ చేసుకుని జీవించే పేదలకు నాటు సారా అందుబాటు ధరలో లభించటంతో నాటు సారా విక్రయాలకు డిమాండ్ పెరిగింది. దీంతో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో విచ్చలవిడిగా నాటు సారా తయారీ కేంద్రాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. నాయకులు అధికారులు చొరవ చూపి నాటు సారా విక్రయాలకు పాల్పడే వారిపై బెల్ట్ షాపును నిర్వహించే వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించకపోతే ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతకు గురి కావాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.



# ఆ వందేభారత్ రైళ్లల్లో ఇకనుంచి కనీస ఛార్జి రూ.30



**న్యూఢిల్లీ,:** దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల మధ్య ప్రవేశపెట్టిన వందేభారత్ రైళ్లు ప్రయాణికుల ఆదరణ చూరగొంటున్నప్పటికీ టికెట్ ఛార్జీలు మాత్రం చాలా చాలా అధికంగా ఉన్నాయంటూ ఫిర్యాదులు వస్తున్నాయికానీ వీటిని తగ్గించే యోచనలో మాత్రం భారతీయ రైల్వే లేదు. దీంతో క్రమంగా ప్రయాణికులే అలవాటుపడుతున్నారు. సాధారణ రైళ్లమీద నాలుగు రెట్లు అధికంగా టికెట్ ధరలు ఉంటున్నాయి. ఆ రైళ్లకు, ఈ రైళ్లకు గమ్యస్థానానికి చేరే విషయంలో తేడా గంట నుంచి గంటన్నర ఉంటోంది. ఈ సమయానికే అంత వెచ్చించాలా అంటూ చాలామంది సాధారణ రైళ్లనే ఆశ్రయిస్తున్నారు.

పరుగులు తీయనున్న నమో భారత్ రైళ్లు

ఈ క్రమంలో వందే మెట్రో రైళ్లను ప్రవేశపెడుతున్న సంగతి తెలిసిందే. వీటిని నమో భారత్ రైళ్లుగా పిలుస్తున్నారు. కేరళ రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఏకంగా 10 వందే మెట్రో రైళ్లను కేటాయించింది. అత్యాధునిక సౌకర్యాలున్న ఈ రైళ్లు రాష్ట్ర పర్యాటకాన్ని పరుగులు పెట్టిస్తాయని భావిస్తున్నారు. మొత్తం పది సర్వీసు రైళ్లల్లో కొల్లం నుంచి తిరునల్వేలికి రెండు, త్రిస్సూరుకు రెండు నడవనున్నాయి. అలాగే త్రిస్సూరు నుంచి గురువాయూరు వరకు పొడిగించి నడపాలనే ప్రతిపాదనలున్నాయి. అలాగే ఎర్నాకులం నుంచి తిరువనంతపురం, గురువాయూరు నుంచి మధురై వరకు నమో భారత్ (వందే మెట్రో) రైళ్లు నడవబోతున్నాయి. 100 నుంచి 250 కిలోమీటర్ల దూరం ఉన్న ప్రాంతాల మధ్య ఇవి నడుస్తాయి.

కనీస ఛార్జీగా రూ.30ని నిర్ణయించారు

వీటిల్లో కనీస టికెట్ ఛార్జీని కేవలం రూ.30గా నిర్ణయించారు. అలాగే నెలవారీ పాసులు కూడా ఇవ్వబోతున్నారు. 20 సార్లు సింగిల్ గా ప్రయాణిచేస్తే ఎంత ఛార్జీ పడుతుందో నెలమొత్తం మీద అంతే తీసుకోబోతున్నారు. పర్యాటకు ప్రాంతాలను అనుసంధానం చేయడంతోపాటు అన్ని పర్యాటక ప్రాంతాలను ఈ పది వందే మెట్రో రైళ్లు కవర్ చేస్తాయి. కొండలు, అడవులు, బ్యాక్ వాటర్, తీర ప్రాంతాలు, పడవ పందాలు, కొబ్బరితోటలు.. కుస్తీ పోటీలు, కేరళ సాంప్రదాయ పోటీలు.. తదితరాలను ఆకర్షించే అవకాశం కలుగుతుందని కేంద్రం భావిస్తోంది. కొల్లంకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. చిన్న చిన్న స్టేషన్లలో కూడా హాల్టింగ్ ఇవ్వబోతున్నారు. కొల్లంలో నమో భారత్ రైళ్లు అడుగు పెట్టిన తర్వాత కేరళ పర్యాటకం భారతీయులందరినీ ఆకర్షిస్తుందని, తద్వారా తమకు ఆదాయం పెరుగుతుందని కేరళ ప్రభుత్వం భావిస్తోంది. అందుకు తగ్గ సౌకర్యాలను ఏర్పాటు చేసే పనుల్లో నిమగ్నమైవుంది.

# జపాన్ లో తెలుగు వారి వన భోజన మహోత్సవం..




**న్యూఢిల్లీ,:** భారతీయులు ఎక్కడున్నా.. ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తున్నారు. ముఖ్యంగా తెలుగువారు.. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడున్నా.. తెలుగు పండుగలు జరుపుకుంటున్నారు. తాజాగా జపాన్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో టోక్యోలోని కొమత్సుగావా పార్క్‌లో తెలుగు ప్రజల వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటలు, పాటలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సరదాగా గడిపారు. మధ్యాహ్నం తెలుగు వంటకాలతో భోజనం ఏర్పాటు చేశారు. జపాన్‌లోని తెలుగు ప్రజల్లో ఐక్యత ఇలాగే కొనసాగాలని నిర్వాహకులు కోరుకున్నారు. అటు అమెరికాలోని రోడ్ ఐలాండ్ లో తానా న్యూ ఇంగ్లండ్ విభాగం ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఎన్నారైలు ఆనందగా కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్ కాంతులు, సంగీతం, సంప్రదాయాలతో కూడిన వేడుకల్ భారతీయులు పాల్గొన్నారు. న్యూ ఇంగంల్డ్‌లో నలువైపుల నుంచి వచ్చిన కుటుంబాలతో వేడుకల ప్రాంగణం నిండిపోయింది. ఇటు కువైట్‌లోదక్షిణ భారత రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఎంబసీ ఆడిటోరియంలో ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వివిధ కమ్యూనిటీ సంఘాలతో సంయుక్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో దక్షిణాది రాష్ట్రాల వావరు పాల్గొన్నారు. అవసరమైన వారికి సహాయం చేయడానికి ఎంబసీ 12 వాట్సాప్ నంబర్‌లు అందుబాటులో ఉన్నాయని భారత రాయబారి డాక్టర్ ఆదర్శ్ స్వైకా చెప్పారు. ఎంబసీ సిబ్బందిగా నటిస్తూ మోసగాళ్లు సహాయం కోసం డబ్బులు అడుగుతున్నారని గుర్తు చేశారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్నడ కూట, తుళు కూట, బిల్లవ సంఘం, తెలుగు కళా సమితి, జానపద నృత్య ప్రదర్శనలు చేశారు.

# ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం!




ఈ రోజుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలలో విద్య, వైద్య ఖర్చులు భరించటం దుర్లభంగా మారింది. పిల్లల ప్రాథమిక విద్యను అందించటమే లగ్జరీగా మారింది. అధిక ఫీజులను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత దశాబ్ద కాలంగా వైఫల్యం చెందాయి. నిరాశా, నిస్పృహల్లో కూరుకుపోయిన ఈ వర్గాలకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయ ప్రకటన బీడు భూముల్లో తొలకరివానలా ఈ శుభవార్త ఆనందాన్ని పంచింది. విద్యార్థులకు ఉన్నత చదువులకై ఆర్థికంగా సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యంగా దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు విద్యా లోన్లు ఇచ్చేందుకు ప్రధానమంత్రి (పీఎం)-విద్యాలక్ష్మి స్కీమ్‌ను తెచ్చింది. దీనికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024-25 నుంచి 2030-31 వరకు మొత్తం రూ.3,600 కోట్లతో ఈ స్కీమ్‌ను అమలు చేసేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మొత్తాన్ని 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను వర్కింగ్ క్యాపిటల్ కింద ఇవ్వనుంది.

### ఇదీ పీఎం-విద్యాలక్ష్మి పథకం

పీఎం- విద్యాలక్ష్మి స్కీమ్ కింద దేశంలోని క్వాలిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ (క్యూహె. ఈఐ)లో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ గ్యారంటీ ద్వారా లోన్ లభిస్తుంది. నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ద్వారా ప్రకటించే టాప్ 860 క్యూహెచ్ఈఐలలో అడ్మిషన్లు పొందే స్టూడెంట్లు ఈ పథకాన్ని పొందడానికి అర్హులు.. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాసంస్థలతో పాటు... ప్రైవేట్ విద్యాసంస్థలూ ఉంటాయి. ఈ పథకం కింద రూ.7.5 లక్షల వరకు విద్యార్థులకు రుణం ఇస్తారు. ఇందులో 75 శాతం రుణానికి బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. దీనికి అదనంగా ఒకవేళ స్టూడెంట్ ఫ్యామిలీ ఇన్ కమ్ రూ.8 లక్షల కంటే తక్కువ ఉండి, ఏ ప్రభుత్వ పథకం స్కాలర్ షిప్ గానీ పొంది ఉండకపోతే.. రూ.10 లక్షల వరకు లోన్ ఇవ్వడంతో పాటు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తారు. ప్రతి ఏటా లక్ష మంది స్టూడెంట్లకు వడ్డీ రాయితీ ఇస్తారు. ఇందులో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరి టెక్నికల్, ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుంది. సెంట్రల్ హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పీఎం-విద్యాలక్ష్మి పోర్టల్ తీసుకొస్తారు. అందులో ఈ లోన్ అవసరమైన స్టూడెంట్లు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పథకం త్వరలో అమల్లోకి వస్తే... ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలలోని మెరిట్ కలిగిన పిల్లలకు వరప్రదాయినిగా ఉంటుందని అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులలో ఐక్యత రావాలి..!



రైతులకు రాజకీయ పార్టీలలో పదవులు, ప్రజా ప్రతినిధులుగా అవకాశాలు కల్పిస్తూ రైతుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడంలో రాజకీయ నాయకులు సఫలీకృతమైతున్నారు. దీంతో రైతులకు నష్టం జరుగుతున్నప్పటికీ పదవులు అనుభవించే రైతులు నోరు మెదపకపోగా, వారి పార్టీకి సంబంధించిన రైతులను కూడా అన్యాయంపై జరిగే నిరసనకు దూరం ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అలా రైతుల జీవితాలతో రాజకీయ పార్టీలు చెలగాటం ఆడుతున్నాయి. రైతుల సమస్యలు తీర్చే వారే కరువయ్యారు. ప్రస్తుతం వ్యవసాయం చేయడం అంటే జూదం అనేలాగా తయారయ్యింది పరిస్థితి. సమాజంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న అందరూ రైతులు ఏకమై ఆ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. కొందరు రాజ కీయ నాయకులు రైతులకు పదవులు అంటగడుతూ రైతులను విచ్ఛిన్నం చేస్తున్నారు. దీంతో రైతులకు నష్టాలు వాటిల్లుతున్నా వాటిని ఎదురించలేని పరిస్థితులలో వారు ఉన్నారు. అలాంటి వాటి నుండి విముక్తి కలిగి రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా మూకుమ్మడిగా అందరు ఏకమై ఆ సమస్యను పరిష్కరించుకోవాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో రైతులు రైతు సంఘాలుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ సంఘంలోని సభ్యులకు పంట నష్టంలో, పంట అమ్ముకోవడంలో గాని ఇబ్బందులు తలెత్తితే ఆ రైతు సంఘం ముందుండి ఆ రైతు సమస్యను తొలగించాలి. నేడు రైతులు విత్తనాల నుండి మొదలు పంట చేతికి వచ్చి అమ్ముకునే వరకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకునేసరికి రైతుకు మిగిలేది నష్టం మాత్రమే అని ప్రస్తుత పరిస్థితులలో అర్థమవుతుంది. దళారీ వ్యవస్థ రాజ్య మేలుతోంది. మార్కెట్లో పంటకు డిమాండ్ ఉన్న దళారీలు అందరూ ఒకటై, రైతు చేతికి వచ్చిన పంటను తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. దళారీలలో ఉండే ఐక్యత రైతులలో మాత్రం కనబడడం లేదు.

పెస్టిసైడ్స్ మాయజాలం...

మనదేశంలో వ్యవసాయ భూములు మొత్తం పెస్టిసైడ్స్ రసాయనాలకు ఇమిడిపోయాయి. పెస్టిసైడ్స్ మందులు పిచికారి చేయనిదే పంట చేతికి వచ్చే పరిస్థితులు లేవు. పెస్టిసైడ్స్ మందులలో ఏది ప్రభుత్వం ధృవీకరించినది? ఏది నకిలీదో రైతులకు అర్థం కాని పరిస్థితులు ఉన్నాయి. కొత్త కొత్త కంపెనీలను మార్కెట్లోకి వదిలి అక్రమార్కులు రైతులను మోసాలు చేస్తూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. రైతులు వాడే ఎరువులు క్రిమిసంహారక మందులు ఎలా పని చేస్తాయి? ఏ కంపెనీ తీసుకోవాలో, ఏ కంపెనీలో ఎంత రేటు ఉంటుందో రైతులకు తెలియడం లేదు. షాప్ యజమానులు చెప్పినది రేటుగా ప్రస్తు తం కొనసాగుతుంది. పంటకి పురుగు ఆశించినప్పుడు అధికారులు రైతులకు ఏ ఫార్ములా గల మందులు వాడాలో తెలుపుతున్నారే తప్ప కంపెనీల పేర్లు చెప్పడం లేదు. మార్కెట్లో ఒకే ఫార్ములా గల పెస్టిసైడ్స్ అనేక కంపెనీలలో లభించడం రైతులకు ఏది ఒరిజినల్, ఏది డూప్లికేటో తెలుసుకోలేని పరిస్థితులు కనబడుతున్నాయి. విచ్చలవిడిగా కంపెనీలు పుట్టుకొచ్చి నాణ్యతలేని మందులను విక్రయిస్తూ రైతుల డబ్బులను కొన్ని కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. అధికారులు ప్రభుత్వం స్పందించి మార్కెట్లో ఏ ఫార్ములా గల పెస్టిసైడ్స్ మందులు ఒరిజినలో.. వాటిని సరఫరా చేసి నకిలీ పెస్టిసైడ్స్ మందులను అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులు టెక్నాలజీ వాడాలి..

రైతులలో చైతన్యవంతం పెరిగి ఇప్పుడున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయాన్ని సాగు చేసుకుంటే మంచి ఫలితాలను ఆశించే అవకాశాలు ఉన్నాయి. సీడ్ విత్తనాలను ప్రతి గ్రామంలో సీడ్ కంపెనీ వాళ్లు సరఫరా చేస్తున్నారు. వాటిలో కొన్ని కొన్ని గ్రామాలలో అగ్రిమెంట్‌తో పాటు క్వింటాల్‌కు ఇంత రేటు అని ఎకరానికి ఇంత దిగుబడి వస్తుందని అగ్రిమెంట్లు చేసుకుంటున్నారు. అలా చేసుకోవడం ద్వారా పంట దిగుబడి రాకపోయినా సీడ్ విత్తనాలలో ప్రాబ్లం ఉన్న రైతు నష్టపోయే అవకాశాలు చాలా తక్కువ శాతం ఉంటాయి. కానీ అన్ని గ్రామాలలో ఇలా జరగడం లేదు. ప్రతి గ్రామంలో సీడ్ విత్తనాలు తీసుకునే రైతులు ఆ సరఫరా చేసే కంపెనీల నుండి అగ్రిమెంట్ చేసుకుని తర్వాత పంట సాగు చేస్తే ఆ పంట నష్టపోయిన ఆ పంట కొనుగోలుకు ఇబ్బం దులు తలెత్తకుండా ఉంటాయి. సీడ్ విత్తనాలు సాగు చేసే రైతులు అందరూ ఏకమై ఆ కంపెనీ నుండి అగ్రిమెంట్ పేపర్ రాయించుకున్నాకే సీడ్ పంటను సాగు చేస్తే రైతులకు నష్టం వాటిల్లిన ఆ కంపెనీ నష్టపరిహారాన్ని చెల్లించే అవకాశం ఉంటుంది. దిగుబడి వచ్చాక కొనుగోలులో కూడా ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆ కంపెనీవారే కొనుగోలు చేస్తారు. అగ్రిమెంట్ లేకపోవడంతో రైతులకు పంట దిగుబడి తక్కువ వచ్చిన కొనుగోలులో కూడా బెరుకులు ఉన్నాయని కుంటి సాకులు చెబుతూ కొన్ని కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయి.

వ్యవసాయమే జీవనాధారం..

మన దేశంలో చాలావరకు వ్యవసాయంపైనే ఆధారపడిన కుటుంబాలు ఉన్నాయి. కానీ వ్యవసాయ రంగంలో చాలావరకు నకిలీ ఎరువులతో పాటు నకిలీ విత్తనాలు నకిలీ పెస్టిసైడ్స్ చలామణి అవు తున్న ప్రభుత్వాలు ఎందుకు అరికట్టలేకపోతున్నా యి. రైతులందరూ ఏకమై సర్టిఫైడ్ చేసిన విత్తనాలతో పాటు పెస్టిసైడ్స్ కూడా వినియోగిస్తే పంటలు రైతుకు ఖర్చు తక్కువతో పాటు అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి అన్యాయం జరిగితే ఉద్యోగ సంఘాలు అందరూ ఏకమై ఎలా అయితే పోరాడుతారో అలాగా రైతు లలో కూడా ఏ ఒక్క రైతుకు నష్టం జరిగిన అందరూ రైతులు ఏకమై ఆ నష్టపరిహారాన్ని ఆ కంపెనీల నుండి గాని ఆ దళారీల నుండి గాని వచ్చే విధంగా చేస్తే గాని వ్యవస్థలో మార్పు రాదు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com